


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

TELANGANA RISING
CURE - PURE - RARE

సంపుటి : 19 సంచిక : 35 | 14-04-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# మహిళా కోటాతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు




## మహిళా కోటాను వెంటనే అమలు చేయండి
## డీ లిమిటేషన్‌పై సమిష్టిగా చర్చించాల్సిందే
## ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డి సూచన

హైదరాబాద్,

అసెంబ్లీ సీట్లలో మహిళా కోటా వెంటనే అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ పేరుతో డీలిమిటేషన్‌ని ముందుకు తేవొద్దని సూచించారు. డీలిమిటేషన్‌పై కేంద్రం తీరు సరైనది కాదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్, లోక్‌సభ డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రస్తావించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ పెట్టారు. జనాభా ఆధారిత డీలిమిటేషన్‌పై ఆందోళనలు చేయొద్దని అన్నారు. దక్షిణ, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డీలిమిటేషన్ తాత్కాలిక రాజకీయ లాభమని, కానీ దేశానికి తీరని నష్టమని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ ప్రయోజనం.. పార్టీ ప్రయోజనాల కంటే ముఖ్యమైనదని చెప్పారు. పోరాటా విధానానికి ప్రత్యామ్నాయాలు పరిశీలించాలని సూచించారు. డీలిమిటేషన్‌పై అన్ని పార్టీలతో చర్చించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.



# మరోమారు ఎదురు కాల్పులు

## మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి
## అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి.

2



# వికసిత భారత్ లక్ష్య సాధనలో మినరల్స్ కూడా కీలకమే

ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం హెచ్ఐసీసీలో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్ / స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియోపాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు.

వార్త 2లో



# నాంపల్లి రెడ్‌హిల్స్‌లో అగ్నిప్రమాదం

నాంపల్లి రెడ్‌హిల్స్‌లోని మూడంతస్తుల భవనంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భవనం మూడో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో భవనంలో 23 మంది నివాసితులు ఉన్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. భవనంలో చిక్కుకున్న 23 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

2

# శ్రీపాదరావుకు సిఎం రేవంత్ నివాళి



హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27 వ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్రపటం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న నాయకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని ఈ సందర్భంగా సీఎం నివాళి అర్పించారు. సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ వరకు అన్ని పదవులకు వన్నె తెచ్చిన నేత అని ఆయన కొనియాడారు. శాసనసభ ఔనత్యాన్ని పెంపొందిస్తు హుందాగా ఆయన సభను నడిపిన తీరు శ్లాఘనీయమని ముఖ్యమంత్రి అన్నారు. దుద్దిళ్ల శ్రీపాదరావు జీవితం నేటి తరానికి ఒక గొప్ప స్ఫూర్తి అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎంఎల్ ఏ సంజయ్ పాల్గొన్నారు.

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

## ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు
## ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన

అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.



వార్త 2లో




# వచ్చే విద్య సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026–27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది.

2



2

# మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు

మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌ను దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని ఎన్డీయే కూటమి పార్టీల నేతలే చెబుతున్నారని బిజెపి ఎంపి డికె అరుణ అన్నారు.

# బిఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే పరిమితం

2

## ఖానాపూర్ సభలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు





# ఐటి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

వార్త 2లో

# సమ్మెపై కార్మికులు ఆలోచించాలి: పొన్నం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

:తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. రెండు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ వేసినట్లు తెలిపారు. మిగతా అంశాలు క్లియర్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని.. తొందర పడవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

## ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు

### ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన

**వాషింగ్టన్,**

అమెరికా–ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురుచూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్–ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ మీదుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.



దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఆదేశించారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసేందుకు ట్రంప్, ఆయన సలహాదారులు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌ను అన్ని వైపుల నుంచి దిగ్బంధించి చర్చల్లో ప్రతిష్టంభనను తొలగించాలనేది యూఎస్ ప్రభుత్వం ఉద్దేశమని కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా నాటో దేశాలను కూడా రంగంలోకి దింపేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హోర్ముజ్ మీదుగా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలాల్లోకి యూఎస్ యుద్ధ నౌకలు వస్తే దాడులు తప్పవని హెచ్చరించింది. చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణమని తేల్చి చెప్పింది. యూఎస్ పెట్టిన అసమంజసమైన డిమాండ్స్ కారణంగానే చర్చల్లో పీటముడి పడిందని పేర్కొంది. అణు కార్యక్రమం వదులుకునే దిశగా ఇరాన్ నుంచి స్పష్టమైన హామీలు రాలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు.

## మరోమారు ఎదురు కాల్పులు

### మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి

### అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్

**రాయ్‌పూర్, అక్షరకలం ప్రతినిధి**

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. ఆ ప్రాంతంలో మరికొందరు మావోయిస్టులు దాగి ఉన్నారనే అనుమానంతో విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. గత నెలలో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ సమయంలో సుమారు పదిమంది మావోయిస్టులు అక్కడి నుంచి అడవుల్లోకి పారిపోయినట్లు సమాచారం. వారు దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఉపయోగించి తప్పించుకున్నారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. వారిని గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. భద్రతా బలగాలు అడవిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. మరి కొంతమంది మావోయిస్టులు అటవీలో దాగి ఉండవచ్చనే అనుమానంతో ఆపరేషన్‌ను భద్రతా బలగాలు కొనసాగిస్తున్నాయి. మావోయిస్టుల కదలికలపై గత కొంతకాలంగా భద్రతా బలగాలు నిఘా పెంచాయి. వారికి వచ్చిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్‌ని చేపట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ఆపరేషన్ జాగ్రత్తగా కొనసాగుతోంది. ఈ ప్రాంతం గతంలో కూడా మావోయిస్టు కార్యకలా పాలకు కేంద్రంగా ఉంది. తరచూ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతు న్నాయి. మావోయిస్టులు ఉద్యమం ప్రభావం ఈ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతోండటంతో భద్రతా సవాళు నెలకొన్నాయి. ఎన్‌కౌంటర్ నేపథ్యంలో సమీప గ్రామాల్లో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అటవీ ప్రాంతానికి వెళ్లకు ండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన మరికొంతమంది మావోయిస్టులను పట్టుకోవడానికి డ్రోన్ సర్వైలెన్స్, ప్రత్యేక కూంబింగ్ బలగాలు ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్ మరికొన్ని గంటలు లేదా రోజులు కొనసాగవచ్చని భద్రతా వర్గాలు చెబుతున్నాయి. మాచపల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందడం, పలువురు తప్పించుకోవడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోం ది. ప్రస్తుతం కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## నాంపల్లి రెడ్‌హిల్స్‌లో అగ్నిప్రమాదం

### సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

నాంపల్లి రెడ్‌హిల్స్‌లోని మూడంతస్తుల భవనంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భవనం మూడో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో భవనంలో 23 మంది నివాసితులు ఉన్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. భవనంలో చిక్కుకున్న 23 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని, ప్రాణనష్టం ఏమీ లేదని అధికారులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నప్పటికీ, అగ్నిమాపక శాఖ సిబ్బంది త్వరితగతిన స్పందించి.. మంటలు ఇతర ఫ్లోర్లకు వ్యాపించకుండా నివారించారు. చివరకు మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. భవనంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మంటలు పూర్తిగా అదుపులోకి రావడం, ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అగ్నిప్రమాదంపై స్థానిక పోలీసులు, అగ్నిమాపక అధికారులు దర్యాప్తు మొదలుపెట్టారు.

## వచ్చే విద్యసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు

### 15నుంచి సీట్ల భర్తీకి తొలివిడత ప్రక్రియ

### తెలంగాణలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం 2026–27లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో సీట్ల భర్తీకి నిర్వహించే దోస్త్ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. ఈనెల 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ పక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఒక మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు జరగనుంది. సీట్ల కేటాయింపు అనంతరం ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఇక రెండో దశ సీట్ల రిజిస్ట్రేషన్ పక్రియ మే 15వ తేదీ నుంచి మే 25వ తేదీ వరకు కొనసాగనుంది. మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. మే 30వ తేదీ సీట్లు కేటాయిస్తారు. మూడో విడత రిజిస్ట్రేషన్ పక్రియ మే 31వ తేదీ నుంచి జూన్ 15వ తేదీ వరకు జరగనుంది. జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో, మూడో విడత సీట్ల కేటాయింపు అనంతరం కూడా ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో హాజరై అడ్మిషన్ పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. జూన్ 29, 30వ తేదీల్లో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 1వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.

## వికసిత భారత్ లక్ష్య సాధనలో మినరల్స్ కూడా కీలకమే

### మినరల్ రంగంలో ఆత్మనిర్భరత భారత్‌పై ప్రత్యేక దృష్టి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,**

ప్రపంచవ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్ ప్రాముఖ్యం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో మినరల్స్ కీలకమని చెప్పుకొచ్చారు. మినరల్ రంగంలో ఆత్మనిర్భరత సాధించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం హెచ్ఐసీసీలో భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2వ విడత ఎక్స్‌ప్లోరేషన్ లైసెన్స్ వేలం, 7వ విడత క్రిటికల్ / స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్స్ వేలం కార్యక్రమానికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జియోపాలిటిక్స్, క్లైమేట్ మార్పు, ఆర్థిక భద్రతలో ఈ మినరల్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఇప్పటివరకు 46 బ్లాక్స్ వేలం విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర మంత్రి వెల్లడించారు. 7వ విడతలో 19 బ్లాక్సల వేలం ప్రారంభమైందన్నారు. మినరల్ ఎక్స్‌ఎ÷–లోరేషన్ లైసెన్స్ మొదటి విడత ప్రారంభమైందని.. త్వరలోనే 11 బ్లాక్సలకు రెండో విడత లైసెన్స్ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో 2 వెనేడియం, టైటానియం బ్లాక్స్ సిద్ధం చేసినట్లు మంత్రి ప్రకటించారు. మైనింగ్ కార్యకలాపాలను వేగవంతం చేయడం కోసం చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రాలు స్వతంత్రంగా వేలం నిర్వహించే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. పర్యావరణ అనుమతుల పక్రియను సరళీకరించడం, 24 మినరల్స్‌పై కస్టమ్స్ డ్యూటీ రద్దు చేయడం, త్వరగా ఉత్పత్తి ప్రారంభించే కంపెనీలకు ప్రోత్సాహకాలు అందించడం వంటి చర్యలు తీసుకోనున్నట్లు కిషన్ రెడ్డి వివరించారు. స్క్రాప్ నుంచి మినరల్స్ రీసైక్లింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. విదేశాల్లో మైనింగ్ ప్రయత్నాలు చేపట్టామని తెలిపారు. రక్షణ రంగం, ఎలక్ట్రిక్ వెహికల్స్, గ్రీన్ ఎనర్జీకి క్రిటికల్ మినరల్స్ కీలకమని.. ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత్‌ను గ్లోబల్ మైనింగ్ లీడర్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

## మహిళా రిజర్వేషన్లపై విమర్శలు తగవు

### ప్రతి ఒక్కరూ స్వాగతించాల్సిందే

### డి లిమిటేషన్‌తో ఎవ్వరికీ అన్యాయం జరగదు

### సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌ను దేశ ప్రజలు స్వాగతిస్తున్నారని ఎన్డీయే కూటమి పార్టీల నేతలే చెబుతున్నారని బిజెపి ఎంపి డికె అరుణ అన్నారు. మహిళా రిజర్వేషన్ అంశానికి ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇస్తూనే డీలిమిటేషన్‌పై విమర్శలు చేస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా విమర్శలు చేయడం సరికాదని ఆమె వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రంగా స్పందించారు. మహిళా రిజర్వేషన్లు, పార్లమెంటు, అసెంబ్లీలలో మహిళల ప్రాతినిధ్యం పెంచడానికి సాయపడుతుందని డీకే అరుణ తెలిపారు. మహిళా రిజర్వేషన్ల అంశంపై రాజకీయం చేయవద్దని ప్రతిపక్ష పార్టీలకు ఆమె సూచించారు. ఈ రిజర్వేషన్ల ద్వారా చట్టసభల్లో మహిళలకు సమాన అవకాశాలు లభిస్తాయని, దీనికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మద్దతును అవసరమని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో, ఇలాంటి చట్టాలు మహిళలకు చాలా మేలు చేస్తాయని ఎంపి తెలిపారు. రిజర్వేషన్లతో చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందని డీకే అరుణ అన్నారు. అలానే డీలిమిటేషన్‌పై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గాల పునర్విభజనపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేదన్నారు. తాము కూడా దక్షిణాదిలోనే ఉన్నామని, అన్యాయం జరగనివ్వబోమని చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరుగుతుందని, ఈ పక్రియకు రెండేళ్ల సమయం పడుతుందని అన్నారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయొద్దని కాంగ్రెస్‌ను కోరుతున్నాని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాన్ని రేవంత్‌కే వదిలేస్తున్నాని కిషన్‌రెడ్డి అన్నారు.

## బిఆర్ఎస్‌తో పొత్తు ఇక్కడికే పరిమితం

### ఖానాపూర్ సభలో బిజెపి అధ్యక్షుడు రాంచంద్రరావు

**నిర్మల్,**

పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు




బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు. తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.

## ఐటి ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి

### ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు ఉండరాదు

### ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్న బండి సంజయ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళు ,, వేధింపులు, రహస్య నెట్‌వర్కల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి బండి సంజయ్ కొన్ని కీలక సూచనలు చేశారు. అన్ని ప్రధాన ఐటీ కంపెనీల హెచ్‌ఆర్ బృందాలతో తక్షణ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఉద్యోగుల భద్రతపై స్పష్టమైన విధానాలు రూపొందించాలని అన్నారు. ఉద్యోగుల ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏ కేసును కూడా దాచిపెట్టకూడదని చెప్పుకొచ్చారు. ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులు ఒంటరిగా ఉండకుండా వారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు. పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్‌ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.

## హోర్ముజ్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

### దిగ్బంధిస్తే తీవ్ర పరిణామాలు

### ఘాటుగా హెచ్చరికలుచేసిన ఇరాన్

**టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి**

:హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక లపై ఇరాన్ మరోసారి ఘాటుగా స్పందించింది. హోర్ముజ్ ఇప్పటికీ తమ నియంత్రణలోనే ఉందని పేర్కొంది. శత్రువులు ఏ చిన్న పొరపాటు చేసినా ప్రమాదం తప్పదని హెచ్చరించింది. అంతకుముందు ఇరాన్ సైనిక దళం (ఐఆర్‌జీసీ) కూడా ట్రంప్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. హోర్ముజ్ వైపు వచ్చే యుద్ధ నౌకలపై దాడి చేస్తామని హెచ్చరించింది. పౌర నౌకల రాకపోకలకు మాత్రం ఎలాంటి ఇబ్బందీ ఉండదని భరోసా ఇచ్చింది. యుద్ధ నౌకలు వస్తే మాత్రం కాల్పుల విరమణను ఉల్లంఘించినట్టేనని స్పష్టం చేసింది. ఇక యూఎస్‌తో చర్చలు విఫలం కావడంపై ఇరాన్ మంత్రి అరాగ్చీ ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 47 ఏళ్ల తరువాత జరిగిన అత్యున్నత స్థాయి చర్చలకు తాము సదుద్దేశంతో వెళ్లామని చెప్పారు. ఒప్పందం అంగుళం దూరంలో ఉండగా యూఎస్ తన లక్ష్యాలను, ఉద్దేశాలను మార్చుకుందని ఆరోపించారు. మునుపటి అనుభవాల నుంచి ఎలాంటి గుణపాఠాలను అమెరికా నేర్చుకోలేదని అన్నారు. మంచి భావాలుంటే చివరకు మంచే జరుగుతుందని అన్నారు. మనసులో శత్రుత్వం ఉంటే తుదకు అదే మిగులుతుందని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. సోమవారం హోర్ముజ్‌లో నౌకల ట్రాఫిక్ స్తంభించిపోయిందని లాయిడ్స్ లిస్ట్ ఇంటెలిజెన్స్ అనే మారిటైమ్ సంస్థ తాజాగా పేర్కొంది. హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామన్న ట్రంప్ ప్రకటన తరువాత నౌకల రాకపోకలు నిలిచిపోయాయని పేర్కొంది. ఎలాంటి ఒప్పందం లేకుండా ఇరాన్‌తో చర్చలు ముగియడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి స్పందించారు. గతంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మాత్రం కొనసాగుతోందని అన్నారు. ఇరాన్ మళ్లీ చర్చలకు వస్తుందా? రాదా? అనేది తనకు ఇక అనవసరమని కూడా చెప్పారు. ఇప్పటికే ఇరాన్ పరిస్థితి దగజారిందని, మిలిటరీ ధ్వంసమైపోయిందని చెప్పారు. శాంతి చర్చలు విఫలమవడానికి అమెరికానే కారణమని ఇరాన్ ఆరోపించింది. యుద్ధాన్ని ముగించేందుకు అమెరికాతో ఇరాన్ చిత్తశుద్ధితో సంప్రదింపులు చేసింది. కానీ, ఇస్లామాబాద్ ఒప్పందానికి కొన్ని అంగుళాల దూరంలోనే చర్చలు కుప్పకూలాయి. అతివాద భావజాలం, లక్ష్యాలు మారడం, నిర్బంధం వంటివి మాకు ఎదురయ్యాయి. మంచి చేస్తే మంచి జరుగుతుంది. చెడు చేయాలని చూస్తే శత్రుత్వమే మిగులుతుందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి పోస్ట్ చేశారు.

# చండూరులో రోడ్డు భద్రతపై ముమ్మర అవగాహన:

పమాదాల నివారణే లక్ష్యం

అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

అక్షరకలం, చండూరు





నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 13 నుండి 18 వరకు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా, నేడు చండూరు పట్టణం మరియు మండల పరిధిలోని గ్రామాలలో స్థానిక పోలీసు మరియు రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చండూరు సీఐ, ఎమ్మార్వో, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు పాల్గొని, మండల వ్యాప్తంగా అత్యధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, ఆయా చోట్ల ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించారు. భవిష్యత్తులో ప్రాణనష్టం జరగకుండా రోడ్ల పక్కన ఉన్న గుంతలను పూడ్చడం, ప్రమాదకరంగా ఉన్న తెరిచి ఉన్న బావులను మూయించడం, మరియు మలుపుల వద్ద చూపును అడ్డుకుంటున్న పొదలను తొలగించడం వంటి కీలక పనులను చేపట్టాలని నిర్ణయించారు. దీనితో పాటు విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ప్రతి గ్రామంలో ప్రజలకు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తూ, ఎప్పటికప్పుడు సమాచార మార్పిడి కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను కూడా ఏర్పాటు చేశారు. ప్రమాదాల నివారణకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

# చేనేత కార్మికులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ శ్రీనివాసు

యాదాద్రి భువనగిరి అక్షర కలం



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 10,323 మంది చేనేత కార్మికులకు ఈ నెల 16వ తేదీ నుండి ఆరోగ్య శిబిరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో ఏర్పాటు చేసినట్లు చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఆరోగ్య శిబిరాల్లో ప్రభుత్వ వైద్యులు, జనరల్ ఫిజీషియన్, ఆప్తమాలజిస్ట్ (కంటి వైద్యుడు), ఆర్థోపెడిషియన్ (ఎముకల వైద్యుడు) పాల్గొని చేనేత కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరాల్లో చేనేత కార్మికులకు రక్తపోటు (బిపి) పరీక్షలు, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు, ఎముకల సమస్యల నిర్ధారణతో పాటు వివిధ దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలకు సంబంధించిన పరీక్షలు చేస్తారని ఆయన అన్నారు.

# అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందాలి .. ఐటిడిఎ. పిఓ. బి.రాహుల్,



అక్షర కలం / భద్రాచలం

వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వివిధ వ్యక్తిగత సమస్యలు మరియు ప్రభుత్వంప్రవేశపెడుతున్న సంక్షేమపథకాలద్వారాజీవ నోపాధిపెంపొందించుకోవడానికి గిరిజన దర్బార్ లో దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన కుటుంబాలకు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.సోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలోనిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకుప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజనులు సమర్పించిన అర్జీలలో పోడు భూముల సమస్యలు,పోడు భూముల పట్టాల కొరకు,భూ సమస్యలు,వ్యక్తిగత సమస్యలు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాల కొరకు, వ్యవసాయ భూములకుకరెంటుమోటార్లుఇప్పించుట కొరకు,గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించు కోవడానికి జీవన భృతి కల్పించుట కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, వ్యవసాయంనకు నీటి వసతి కల్పించుకోవడానికి బోర్లు అనుమతి కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు మరియు మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వృద్ధాప్యపు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్ ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వృత్యంతర శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించడం కొరకు, గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు.గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు తో పాటు ఆన్లైన్ చేయించి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతలవారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఏడిఎంహెచ్వో సైదులు,ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు,డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, ఎల్ టి ఆర్ డీటి నాగేశ్వరరావు, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ,మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, హౌసింగ్ ఏఈ హేమంత్,గురుకులం ప్రిన్సిపాల్ పద్మావతి మరియు వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది జోగారావు,ఝాన్సీ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జలియన్ వాలాబాగ్ అమరవీరులకు నివాళులు

మందమర్రి, ఏప్రిల్ 13 అక్షర కలం ప్రతినిధి:



జలియన్ వాలాబాగ్ హత్యాకాండలో చనిపోయిన ప్రజలకు సోమవారం పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్, ప్రస్తుత సింగరేణి ఎస్ అండ్ పీసీ ఉద్యోగి రాజేష్ పిహ్వాల్, రాణి పిహ్వాల్ దంపతుల రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి ఘనంగా నివాళు లర్పించారు. సందర్భంగా రాజేష్ పిహ్వాల్, రాణి పిహ్వాల్ లు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో జలియన్ వాలాబాగ్ సంఘటన ఒక మరపురాని విషాద కట్టమని అన్నారు. 1919 ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లో జరిగిన ఈహత్యాకాండలో నిరాయుధ ప్రజలు తమ ప్రాణాలను అర్పించడం, దేశ స్వేచ్ఛ కోసం చేసిన అత్యున్నత త్యాగానికి నిదర్శనంఅని తెలిపారు. అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ వారికి హృదయపూర్వక శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు "విష్ణువర్ధన్ రెడ్డి"

## జిల్లా అదనపు కలెక్టర్లు భాస్కరరావు, వెంకా రెడ్డి ఘనంగా జిల్లా పంచాయతీ అధికారి వీడ్కోలు సమావేశం

యాదాద్రి భువనగిరి, అక్షర కలం





జిల్లా పరిపాలనలో తనదైన ముద్ర వేసి, సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ ), జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ విష్ణువర్ధన్ రెడ్డి వీడ్కోలు సమావేశం సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అత్యంత ఘనంగా జరిగింది. సూర్యాపేట జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ( డిఆర్డిఓ) గా పదోన్నతిపై వెళ్తున్న ఆయనను జిల్లా యంత్రాంగం ఘనంగా సన్మానించింది.

### సమర్థవంతమైన పాలన... ప్రశంసల జల్లు..

ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకా రెడ్డిలు మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డి సేవలను కొనియాడారు. జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికలను ఎటువంటి చిన్న పొరపాట్లు లేకుండా, సమన్వయంతో నిర్వహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన కృషితోనే పోలింగ్ శాతంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పల్లె ప్రగతి కార్యక్రమాల అమలులో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు.ప్రతి ఫైలును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సులభతరంగా పరిష్కరించడంలో విష్ణువర్ధన్ రెడ్డి, ప్రత్యేక శ్రద్ధ చూపేవారని సహచర అధికారులు వెల్లడించారు. క్రమశిక్షణతో కూడిన ఆయన పనితీరు సిబ్బందికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. వృత్తి పట్ల అంకితభావం, పారదర్శకమైన పరిపాలన అందించిన విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో శోభారాణి, డీఆర్ఓ జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, జెఏసి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13:



జన గణనలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్ళికేరి మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరు కాగా, వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జన గణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల సమన్వయంతో ఇండ్ల గణన ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు నియమించబడిన ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు గారి 27 వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (అక్షర కలం)



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 27 వ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెమోంటోలు మరియు మున్సిపల్ సిబ్బందికి దుస్తువులు పంపిణీ తదుపరి శ్రీపాద కాలనీ వాసులు ఏర్పాటు చేసిన శ్రీపాద రావు గారి నూతన విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గార్లతో కలిసి ప్రారంభించి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుతదుపరి మంథని నియోజకవర్గంలోని ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది..ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, సూడా చైర్మన్, పెద్దపల్లి జిల్లా నాయకులు, కార్యకర్తలు, శ్రీపాద రావు గారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తారాస్థాయికి చేరిన హైదరాబాద్ నగర ఆటో డ్రైవర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి:

ఫ్యూచర్ సిటీ ఐ ఎల్ డబ్లు ఎఫ్ ఆటో యూనియన్ కన్వీనర్ ఉస్మాన్ బిన్ అవల్గీ :




హైదరాబాద్ : ఏప్రిల్ 13, ( అక్షర కలం న్యూస్ ): నగరంలో డిస్టిక్ ఆటోల అక్రమ రవాణా వల్ల హైదరాబాద్ నగర ఆటో డ్రైవర్ల సమస్యలు తారాస్థాయికి చేరాయని, వారి సమస్యల పరిష్కార భాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వేంటనే పరిష్కరించాలని ఫ్యూచర్ సిటి ఆటో యూనియన్ కన్వీనర్ ఉస్మాన్ బిన్ అవల్గీ అన్నారు ఆదివారం సాయంత్రం బొరబండలో (ఐ ఎల్ డబ్లు ఎఫ్) ఆల్ ఇండియా లేబర్ వర్కర్స్ ఫేడరేషన్ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హజరైనారు. ఈ సందర్భంగా ఉస్మాన్ బిన్ అవల్గీ తమ ఆటో నాయకులు, మరియు డ్రైవర్ కార్మికులతో కలసి నగర ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారడిమాండ్ కి సంబందించిన ఫ్లేక్సీనిఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నగరంలో అనుమతులు లేకున్నా డిస్టిక్ ఆటోలు నడపడంతో నగర ఆటో డ్రైవర్లు సరైన గిరాకిలు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్ లీగల్ గా నగరంలో నడుస్తున్న ఆటోలనునియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతుందనిఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలు పట్టించుకోకపోవడంతో డిస్టిక్, మరియు నగర ఆటో డ్రైవర్ల మద్య వైరం పెరుగుతుందన్నారు.గత దశాబ్ద కాలంగా పెరిగిన ధరలఆధారంగా మీటర్ చార్జీలు పెంచడంలో ప్రభుత్వానికి పట్టింపు లేకుండా పొయిందని, ఓలా, ఉబర్, ర్యాపిడోలు కూడా దూరాలకు తగ్గట్టుగా రెట్ల నిర్ణయం జరగక ఆటో డ్రైవర్లకు నష్టాలు జరుగుతున్నాయని వాపోయారు. ఇప్పటికైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఇన్ లీగల్ గా నగరంలో నడుస్తున్న డిస్టిక్ ఆటోలను రద్దు చేసి నగర ఆటో సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఐ ఎల్ డబ్లు ఎఫ్ కి చెందిన నాయకులు మహ్మద్ ఫేరోజ్, సయ్యద్ అహ్మద్, మహ్మద్ ఫారూక్, సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఊరట...

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13 (అక్షర కలం)

పెద్దపల్లి జిల్లా ప్రధాన వైద్యశాల లో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో సోమవారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎనిమిదవ పోషణ పక్షం 2026 కార్యక్రమంలో పాల్గొని పలువురు మహిళలకు ప్రభుత్వం తరుపున సీమంతం చేసి వారిని ఆశీర్వదించి మరియు 304 మంది అంగన్వాడీ టీచర్లకు రూ. 42.28 లక్షల విలువ గల స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసి అనంతరం 13 మంది దివ్యాంగులకు రూ. 8.60 లక్షల విలువ గల ల్యాప్ టాప్స్, టాబ్స్ పంపిణీ చేసి నియోజవర్గంలోని 513 మంది లబ్ధిదారులకు రూ. 1.62 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీ.ఎం.ఆర్.ఎఫ్) చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ..పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అనేది ఒక ఊరట అని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వసతులు, పూర్తిస్థాయిలో డాక్టర్లు, మందులు, కార్పొరేట్ స్థాయిలో సేవలు అందించి రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల గుర్తింపు తెచ్చుకున్నదని చెప్పారు. ప్రజలు మాత శిశు సంక్షేమం, ఇతరత్రా వైద్య సేవలకు ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఒకవేళ ఈ ఆసుపత్రిలో సేవల కంటే మెరుగైన వైద్య సేవలు అవసరమైన పక్షంలో హైదరాబాద్ లోని నిమ్స్ లో వైద్య సేవలు అందించే బాధ్యత తనదన్నారు. దివ్యాంగులకు ల్యాప్ టాప్స్ మరియు టాబ్స్ పంపిణీ చేసి వారి జీవనోపాధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు గుర్తు చేశారు. అంగన్వాడి టీచర్లు మెరుగైన సేవలను అందించడానికి తోడ్పాటుగా ప్రభుత్వం వారికి స్మార్ట్ ఫోన్లు అందిస్తూ పేద పిల్లలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక చొరవ తీసుకొని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలని అదేవిధంగా వారికి తగిన సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. వారితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకొనే పిల్లల సంఖ్యను పెంచి వారికి మరింత మెరుగైన విద్య అందించాలని కోరారు. ఇప్పటికే అంగన్వాడీ టీచర్లు నిబద్ధతతో పనిచేస్తూ ప్రభుత్వ ప్రోగ్రాములను నిర్వహిస్తూ మత శిశు సంక్షేమానికి తోడ్పాటును అందిస్తున్నారని చెప్పారు. టీచర్లకు కొత్తగా ప్రభుత్వం వారికి స్మార్ట్ ఫోన్లు అందించడం జరుగుతుందని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అంగన్వాడీ టీచర్లను కోరారు. గ్రామస్థాయిలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. తాను శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత నుండి 17 కోట్ల పైచిలుకు సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు అందజేశామని గుర్తు చేశారు. అలాగే నిమ్స్ ఆసుపత్రిలో వైద్య ఖర్చులకు సహాయంగా 9 కోట్ల విలువైన గ్యారంటీ చెక్కులను అందజేయడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. ప్రజల ఆశీస్సులతో నిరంతర సేవలు అందించడమే తన లక్ష్యమన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఆత్మరక్షణలో కాంగ్రెస్ !

**కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ అవినీతి కొట్టుకు పోయింది. వారిని విచారిస్తామన్న కేసులు వెనక్కి పోయాయి. కాళేశ్వరం, కార్ రేసు, ధరణివంటి వన్నీ ఇప్పుడు వెనక్కి పోయాయి. పదేపదే బిఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయినా బిఆర్ఎస్ నేతల అవినీతి గురించి నిరూపించలేకపోయారు. ఇది యాదృచ్ఛికమా లేక మరేదైనా కారణం ఉందా అన్నది తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులపై అవినీతి అంశం తెరపైకి వచ్చింది.మంత్రులం దరిపైనా అంతో ఇంతో బురదపడుతూనే ఉంది. ప్రధానంగా మంత్రి పొగులేటిపై విపరీతమైన ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండిస్తున్నా...ప్రజల్లో నమ్మకం కలగడం లేదు. తమపై బురదజల్లుతున్నారని మంత్రులు పొంగులేటి తదితరులు అంటున్నారు. నిప్పులేనిదే పొగరాదు. ప్రభుత్వంలో ఉంటూ అవినీతి గురించి ఆరోపణలు వచ్చినప్పుడు నేరుగా స్పందించాలి. నిజనిర్ధారణ జరగాలి. ముఖ్యంగా నాదర్‌గుల్ భూములపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆయన తనయుడకి భాగం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడి భూములు ప్రభుత్వానివే అయితే చర్యలు తీసుకుని ఉంటే నమ్మకం కలిగేది. కానీ అలా జరగలేదు. ఇవి ప్రభుత్వ భూములే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పి కంపెనీలకు వత్తాసు పలికారే గానీ రైతుల గురించి ఒక్కమాటైనా చెప్పలేదని తాజాగా రైతులు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతలను విమర్శించడం కాదు, రైతులకు ఏం చేస్తదో చెప్పాలని పట్టుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా.. మీరే న్యాయం చేయించాలని డిమాండ్ చేస్తున్నారు.**

ఈ క్రమంలో నాదర్‌గుల్ రైతులు కదంతొక్కారు. దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న భూములకు దూరమై భూపోరాటానికి దిగిన రైతు కుటుంబాలు.. శుక్రవారం మరోసారి తమ భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్‌సైన్యంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నేతలను కడిగిపారేసిన నాదర్‌గుల్ రైతులు ఈాజకీయాలు చేయడం మానుకొని రైతులకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని నాదర్‌గుల్ రైతులు కాంగ్రెస్ నేతలకు తెగేసి చెప్పారు. ప్రతిరోజూ రైతులు వంటావార్పుతో పాటు పలు రీతుల్లో నిరసన కొనసాగిస్తుండగా భూపోరాటానికి బీఆర్ఎస్ సహా వామపక్ష పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు వారికి మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం సంఘీభావం తెలుపుదామని భావించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతల ఆదేశానుసారం స్థానిక నాయకులు శుక్రవారం రైతుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చీరాగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డిపై ఆరోపణలు గుప్పించడంతో రైతులు అడ్డుకున్నారు. రెండున్నరేండ్లుగా భూముల్లోకి వెళ్లనివ్వకుండా ప్రైవేట్ కంపెనీలు ఇబ్బందులు పెడుతుంటే ఎందుకు పట్టించుకోలేదని రైతులు నిలదీశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పెద్దల వద్దకు వెళ్తే ఎవరూ న్యాయం చేయలేదని, గోడు వినలేదని ప్రశ్నించారు. రైతులు మాటలతో ఎదురుదాడి చేయడంతో హస్తం నేతలు కంగుతిన్నారు. ఏదో అనుకుంటో ఏదో జరిగిందని వారి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే వెనుదిరిగారు. వాస్తవానికి రైతుల్లో విభేదాలు సృష్టించేందుకే కాంగ్రెస్ నేతలు వచ్చారని పలువురు రైతులు ఆరోపించారు.ఆ కంపెనీలు వేసిన రేకుల కంచెను దాటుకొని, పోలీసులు, బౌన్సర్లను సైతం లెక్క చేయకుండా భూముల్లోకి చొచ్చుకొని వెళ్లారు. ఈ అనూహ్య



పరిణామాలతో అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొన్నది. తమకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్‌ను తీసుకొని లోపలికి పోయేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు మెయిన్ గేటు వద్దే నిలువరించారు. చాలాసేపు వాగ్వాదం చేసిన తర్వాత గేటు తీసి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు తాళ్లు పట్టుకొని గేటుకు అడ్డుగా రక్షణ వలయంగా నిల్చున్నా రైతులు లెక్క చేయలేదు.ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి అంటూ ముందుకు తోసుకుంటూ వెళ్లారు. లోపలి వైపు ప్రైవేట్ సైన్యం గేటును అదిమిపట్టినా రైతులు పట్టువీడకపోవడంతో ఒక్కసారిగా గేటు తెరుచుకుంది. దీంతో పదుల సంఖ్యలో రైతులు లోపలికి వెళ్లి బౌన్సర్లను తరిమికొట్టారు. ఒకేసారి పెద్ద ఎత్తున రైతులు రావడంతో బౌన్సర్లు భయంతో భూముల్లోకి పరుగులు తీశారు. రెండేండ్లుగా తమల్ని తమ భూముల్లోకి వెళ్లనివ్వకుండా అడ్డుకుంటున్న బౌన్సర్లపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న రైతులు వారిని ఉరికించారు. ఈ క్రమంలో కొంతమంది బౌన్సర్లు గుంతల్లో పడిపోగా మరికొందరిని రైతులు పట్టుకొని దాడి చేసేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. అయితే ఎవరిపైనా దాడులు చేయొద్దని విశారదన్ మహరాజ్ వచ్చి రైతుల్ని వారించి, బౌన్సర్లను అక్కడినుంచి పంపించారు. ఆ తర్వాత రైతులు భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్ కంపెనీలు ధ్వంసం చేసిన బోర్లను, బావులను పూడ్చిన తీరును విశారదన్ మహరాజ్‌కు చూపించారు. పొలాల కోసం వేసుకున్న పైపులను కూడా ధ్వంసం చేశారని, కాలువలను లేకుండా చేశారని, కరెంటు వైర్లను తగులబెట్టారని రైతులు వాటిని చూపుతూ ఆవేదన చెందారు. చాలాకాలం తర్వాత పొలాల్లోకి వెళ్లినందుకు రైతులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో చలనం లేదు. మొన్న వట్టినాగుల పల్లి, ఇవాళ నాదర్‌గుల్ భూముల విషయంలో ప్రభుత్వం తీరుపై అనుమానాలు ఉన్నాయి. వీటిపై నిజాలు చెప్పాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది.

# జనగణన కోసం సూపర్ వైజర్లు.... - ఎన్యూమరేటర్ల నియామకం పూర్తి...

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్...

**మెదక్ /కొల్చారం ఏప్రిల్ 13(అక్షర కలం):-**

జిల్లాలో జరగనున్న జనగణన కార్యక్రమానికి సంబంధించి సూపర్ వైజర్లు మరియు ఎన్యూమరేటర్ల నియామక ప్రక్రియను పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి కులగణన సంచాలకులు శ్రీమతి భారతి హోళికేరి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు నిర్వహించబడనున్న సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులు,



ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 1406 మందిఎన్యూమరేటర్లు, 248 మంది సూపర్ వైజర్లను నియమించామని ఆయన వివరించారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగానిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగనన సూపరిండెంట్ గఫార్ , ఈడియం సందీప్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13:**

వాహనదారులు రహదారి భద్రతా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అరవై - అలైవ్ కార్యక్రమానికి డిసిపి ఏ భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, మంచిర్యాల ఏసిపి ప్రకాష్, జిల్లా రవాణా అధికారి, హాజీపూర్ మండల తహశీల్దార్ పుష్పలత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నిబంధనలను పాటించాలని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రతి వాహనదారుడు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనదారులు జాగ్రత్తగా వాహనాలను నడపాలని, రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి జరిగే ప్రమాదమని తెలిపారు. రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరూ



పాటించాలని, ప్రభుత్వం సురక్షితమైన ప్రయాణం కొరకు రహదారులు నిర్మించిందని, ఈ క్రమంలో రహదారులపై కేజ్ వీల్స్ నడపకూడదని, నిబంధనలు ఉల్లంఘించి రహదారులు దెబ్బతినేలా వాహనాలు నడిపినట్లైతే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనానికి సంబంధించి ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, వాహనదారులు మద్యం సేవించి, మొబైల్ వినియోగిస్తూ వాహనాలు నడపకూడదని తెలిపారు. తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరికినట్లైతే సంబంధిత వాహనదారుడి లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపినట్లయితే వారి తల్లితండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారులపై పరిమిత వేగాన్ని పాటించాలని, రవాణా వాహనాలు పరిమిత లోడ్ రవాణా చేయాలని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యులై వాహనాలను నిబంధనలకు లోబడి జాగ్రత్తగా నడపాలని తెలిపారు. అతివేగం చాలా ప్రమాదమని, అనుభవానికి ప్రమాదానికి సంబంధం లేదని, వేగం పరిమితిలో ఉండి నిబంధనలు పాటించినట్లయితే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా, సక్రమంగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు, కారులో ప్రయాణించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులను రవాణా చేయకూడదని, వాహనాలు నడిపే సమయంలో ఎట్టి పరిస్థితులలో మొబైల్ వినియోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడపకూడదని తెలిపారు. వాహనం నడిపే సమయంలో పాటించే చిన్న చిన్న విషయాలే ప్రాణాలను కాపాడతాయని తెలిపారు. గ్రామ సభలలో రహదారి భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామంలో వాహనాల వేగాన్ని నియంత్రించేలా ప్రమాద ప్రాంతాలను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలలోని అంతర్గత రహదారులపై వాహనదారులకు ఇబ్బందులు లేకుండా పారిశుధ్య నిర్వహణలో భాగంగా రహదారులను శుభ్రంగా ఉంచేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాల పంపిణీ చేశారు. అంతకుముందు మండలంలోని పద్తనపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన తీరు, మధ్యాహ్న భోజన మెనూ అమలు, శుద్ధమైన త్రాగునీటి సౌకర్యాలను కల్పించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పౌష్టిక ఆహారంతో కూడిన మెనూ అమలు చేయాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సబ్బపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన 10వ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని, పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు తమ విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద రహిత సమాజమే లక్ష్యం : అడిషనల్ ఎస్పీ రమేష్

**అక్షర కలం : చిట్యాల**

ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చిట్యాల పట్టణంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్ పోలీస్ మరియు రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ ఎస్పీ రమేష్, డిప్యూటీ కమిషనర్ డా. వాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిబంధనల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాంతకంగా మారుతోందని అన్నారు. కొన్నేళ్లుగా జాతీయ రహదారి పై జరిగిన ప్రమాదాల గణాంకాలను వివరిస్తూ.. అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వంటి కారణాల వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఆయన పిలుపునిచ్చారు వాహన ఫిట్‌నెస్ మరియు సరైన డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. హెల్మెట్



మరియు సీట్‌బెల్ట్ ధరించడం వల్ల ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు మరియు పాదచారుల భద్రత విషయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.?ఈ కార్యక్రమానికి రోడ్డు రవాణా శాఖ సీఐ అంజయ్య ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహాలక్ష్మయ్య నార్కెట్‌పల్లి సీఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ రవికుమార్, చిట్యాల తహసీల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ పందిరి గీత, వైస్ చైర్మన్, గుండెబోయిన శ్రీలక్ష్మి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు మరియు పట్టణ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**అక్షరకలం దేవరకొండ**

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో మంచినీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. బాధ్యతలు చేపట్టిన సర్పంచులు తమ పరిధిలోని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పంచాయతీ ఆదాయం, బడ్జెట్‌ను సమర్థవంతంగా వినియోగించుకుని మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా విషయంలో ఎక్కడా ఫిర్యాదులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను స్పష్టం చేశారు. అనంతరం దేవరకొండ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పార్వతి, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ఎమ్మార్వో విజయ్ కు సన్మానం:




**అక్షర కలం : చిట్యాల**

చిట్యాల మండలం నూతన తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్ ను టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఎమ్మార్వో విజయకుమార్ మాట్లాడుతూ మండలంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న, టీయూడబ్ల్యూజే (ఐజేయు) పట్టణ అధ్యక్షులు మేoడే వెంకన్న, సహాయ కార్యదర్శులు సూరపల్లి సూర్యనారాయణ,, కునూరు మధు, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు మిర్యాల శ్రీనివాస్, అమరోజు వెంకన్న, మెహర్ బాబు తదితరులు పాల్గొన్నారు ..

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## ధోనీ రాకపై కోట్లాది మంది ఫ్యాన్స్ ఎదురుచూపు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న సీఎస్కే అభిమానులకు ధోనీ రాకపై నిరాశే ఎదురవుతోంది. ప్రస్తుత సీజన్లో జట్టు పేలవ ప్రదర్శన కనబరుస్తుండటంకో అందరి దృష్టంతా ఎంఎస్ ధోనీ ఫిట్‌నెస్‌పైనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ ధోనీ లభ్యత గురించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. గత 3 మ్యాచ్‌ల్లో వరుసగా ఓడిపోయిన సీఎస్కేకు ధోనీ లేకపోవడం పెద్ద లోటుగా కనిపిస్తోంది. 44 ఏళ్ల ఈ దిగ్గజ ఆటగాడు ఎప్పుడు మైదానంలోకి వస్తాడా అని కోట్లాది మంది ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు.సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ధోనీ ఇంకా తన గాయం నుంచి పూర్తిగా కోలుకోలేదు. “ఎంఎస్ ధోనీ కోలుకునే ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది.. అయితే ధోనీ మైదానంలోకి వచ్చే ఖచ్చితమైన సమయాన్ని ఇప్పుడే చెప్పలేమని.. దీనికి మరికొన్ని రోజులు పట్టవచ్చని సీఎస్కే సీఈవో చెప్పుకొచ్చారు. ప్రీ–సీజన్ క్యాంపులో ధోనీ మోకాలికి గాయమైందని.. అందుకే ఆయన ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదని సమాచారం. సీఎస్కే సీఈవో ప్రకటన ధోనీ రావడానికి మరింత ఆలస్యం కావచ్చని తెలుస్తోంది. ఇది సీఎస్కే అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది.ఎంఎస్ ధోనీ అందుబాటులో లేకపోయినప్పటికీ.. మరో కీలక ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ రీఎంట్రీపై జట్టు ఆశాభావంతో ఉంది. దక్షిణాఫ్రికాకు చెందిన ఈ యువ బ్యాటర్ గాయం కారణంగా గత కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే డెవాల్డ్ బ్రెవిస్ వేగంగా కోలుకుంటున్నాడని.. తదుపరి మ్యాచ్ లో డెవాల్డ్ బ్రెవిస్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉందని సీఎస్కే సీఈవో వెల్లడించారు. గత సీజన్లో డెవాల్డ్ బ్రెవిస్ 180 స్ట్రైక్ రేట్‌తో అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేయడంతో బ్రెవిస్ రాక జట్టు మిడిలార్డర్‌కు బలాన్ని ఇస్తుందని జట్టు యాజమాన్యం భావిస్తోంది. సీఎస్కే హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా డెవాల్డ్ బ్రెవిస్ రాకపై సానుకూలంగా స్పందించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్ సందర్భంగా ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. బ్రెవిస్ తదుపరి పోరులో అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. వరుస పరాజయాలతో పాయింట్ల పట్టికలో వెనుకబడిన చెన్నై సూపర్ కింగ్స్, ధోనీ లేని లోటును పూడ్చుకుంటూ తిరిగి విజయాల బాట పట్టాలని ప్రయత్నిస్తోంది. ఏది ఏమైనా, “తలా” ధోనీ మైదానంలో ఎప్పుడు కనిపిస్తాడనే ఉత్కంఠ మాత్రం కొనసాగుతూనే ఉంది.

## వైభవ్ బ్యాటింగ్‌కు పిచ్చోడినయ్యా..

### సూర్యవంశీపై పాండ్యా ప్రశంసల జల్లు



రాజస్థాన్ రాయల్స్ సిక్సర పిడుగు వైభవ్ సూర్యవంశీపై ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ప్రశంసల జల్లు కురిపించాడు. 15 ఏళ్ల వయసులోనే అతను ఆడుతున్న ఫియర్‌లెస్ గేమ్ చూసి పిచ్చోడినయ్యానని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గౌహతి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 27 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌ను చిత్తు చేసింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హార్దిక్ పాండ్యా.. తమ ఓటమికి చెత్త బౌలింగే కారణమని అంగీకరించాడు. పవర్ ప్లేలో ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయాలేకపోయామని తెలిపాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పిన హార్దిక్.. భవిష్యత్తులో అతను ఇంతకంటే మెరుగ్గా రాణించాలని ఆకాంక్షించాడు. ‘మా బౌలింగ్ వైఫల్యమే ఓటమికి కారణం. బ్యాటింగ్ ఏ మాత్రం కాదు. ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయలేకపోయాం. రాజస్థాన్ రాయల్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఈ ఓటమికి మా బౌలర్లు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. బౌలింగ్ యూనిట్‌గా మేం ఆశించిన స్థాయిలో రాణించలేదు. కానీ రాజస్థాన్ మాత్రం అద్భుతమైన క్రికెట్ ఆడింది. ఈ ఓటమికి బ్యాటింగ్ ఏ మాత్రం కారణం కాదు. ఈ ఓటమికి ఖచ్చితంగా మా బౌలింగ్ విభాగమే బాధ్యత వహించాలి. టీ20 క్రికెట్‌లో రెండు బంతులతో ఫలితం మారిపోతుంది. 27 పరుగుల తేడాతో ఓడిపోయామంటే.. ఐదు బంతులు మంచిగా వేయాల్సింది. అలా వేసి ఉంటే ఐదు సిక్సర్లు వచ్చేవి కావు. మేం సరైన బంతులు వేసి ఉంటే కచ్చితంగా ఈ మ్యాచ్ గెలిచేవాళ్లం. కానీ రాజస్థాన్ ఓపెనర్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను లాగేసుకున్నారు. ఆ తర్వాత మేం ఎంత ప్రయత్నించినా విజయం దక్కలేదు. 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ నిర్భయంగా ఆడటం చూసి షాకయ్యాను. ఈ మ్యాచ్‌కు సిద్ధమయ్యేటప్పుడు అతని గురించి మేం మాట్లాడుకున్నాం. అతను బ్యాటింగ్ చేసినా విధానం.. ఫియర్‌లెస్ గేమ్, షాట్ సెలెక్షన్ అద్భుతం.. అమోఘం. భవిష్యత్తులో అతను ఇంకా మెరుగ్గా రాణించాలని కోరుకుంటున్నాను. ఈ మ్యాచ్‌లో చేసిన తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని తదుపరి మ్యాచ్‌కు సిద్ధమవుతాం. రేపు ఉదయం సూర్యుడు ఉదయించినట్లే మేం కూడా పుంజుకుంటాం. మా తప్పులను సరిదిద్దుకొని ఆర్‌సీబీతో తదుపరి మ్యాచ్‌కు సిద్ధమవుతాం.’అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్లకు 150 పరుగుల భారీ స్కోర్ చేసింది. యశస్వి జైస్వాల్(32 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(14 బంతుల్లో ఫోర్, 5 సిక్స్‌లతో 39)



దూకుడుగా ఆడాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో అల్లా మొహమ్మద్ గజన్‌ఫర్(2/21) రెండు వికెట్లు తీయగా.. శార్దూల్ ఠాకూర్ ఒక వికెట్ పడగొట్టాడు.బుమ్రా, బౌల్ట్, హార్దిక్, దీపక్ చాహర్ తీవ్రంగా నిరాశపర్చారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



## కథలో బలం లేకున్నా కథనంలో కొత్తదనం

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా ’మేజర్’తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న ’డెకాయిట్’పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించు కుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ.60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ.1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు.

## డెకాయిట్..అడవి శేష్ కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ ’డెకాయిట్’ శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ నేపథ్యంలో నేచురల్ స్టార్ నాని ఈ చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించాడు. అడివి శేష్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ ప్రదర్శన అని, ’డెకాయిట్’ ఒక నిజమైన బ్లాక్ బస్టర్ అని ఎక్స్ వేదికగా కొనియడారు. ’డెకాయిట్’ సినిమా ప్రీమియర్ చూసిన అనంతరం నాని తన ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ, ’డెకాయిట్.. ఒక నిజమైన బ్లాక్ బస్టర్! ఈ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అస్సలు మిస్ కావద్దు. అడివి శేష్ అద్భుతంగా నటించాడు, తన కెరీర్‌లో ఇదే బెస్ట్ పెర్ఫార్మెన్స్. అడివి శేష్‌కు, రచయిత అబ్బూరి రవి గారికి, స్క్రీన్ ప్లే విభాగానికి నా అభినందనలు అని నాని పేర్కొన్నారు. అలాగే హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, ’మృణాల్.. ఈ పాత్రలో నువ్వు చాలా అందంగా లీనమైపోయావు. నీ ఖాతాలో మరో గొప్ప సినిమా చేరింది’ అని ప్రశంసించారు. చిత్ర దర్శకుడు షనీల్ డియో పనితీరును, సంగీతాన్ని మరియు విజువల్స్‌ను నాని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ ఈ ఏడాదిలోనే ఒక అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని నాని కొనియాడారు. నాని చేసిన పోస్ట్‌పై అడివి శేష్ స్పందిస్తూ, థాంక్యూ సో మచ్ బిగ్ బ్రో. మీ రివ్యూ చూశాక మా టీమ్ అంతా చాలా ఉత్సాహంగా ఉన్నారు. మీ మాటలు నాకు ఎంతో ప్రత్యేకం. నిజంగా నా మనసు నిండిపోయిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమాకు ప్రీమియర్ నుంచే పాజిటివ్ రివ్యూలు వస్తుండటంతో ’డెకాయిట్’ బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.



## నటుడు ప్రభాస్ లెజెండ్ దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ కితాబు



బాలీవుడ్ సెన్సేషన్ డైరెక్టర్ ఆదిత్య ధర్ మన రెబల్ స్టార్ ప్రభాస్ కు ’లెజెండ్’ అంటూ కితాబిచ్చేశారు. రెబల్ స్టార్.. ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ఇవి ప్రభాస్ ను ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే పేర్లు. ఈశ్వర్ తో మొదలైన ప్రభాస్ జర్నీ నేడు దేశం గర్వించే రేంజ్ కు చేరుకుంది. కానీ మన డార్లింగ్ చాలా సింపుల్ గా కూల్ గా ఉంటాడు తప్ప స్టార్‌డమ్ గురించి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోరు. ఎంతటి వారైనా ప్రభాస్ తో కలిసి వర్క్ చేసారంటే ప్రేమలో పడిపోవాల్సిందే. తాజాగా ఇటీవల సందీప్ రెడ్డి వంగాతో కలిసి ’ధురంధర్ 2’ సినిమాను వీక్షించారు ప్రభాస్. అయితే, సినిమా చూసి సైలెంట్‌గానే వెళ్ళిపోయాడు డార్లింగ్. కనీసం సోషల్ మీడియాలో రివ్యూ కూడా ఇవ్వలేదు. కానీ, ఆ సినిమా దర్శకుడు ఆదిత్య ధర్ స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా చేసిన పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన ఆదిత్య.. ‘ది లెజెండ్ ప్రభాస్ సర్‌కి నా ప్రేమను తెలియజేయండి‘ అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడి నుంచి సోషల్ మీడియాలో లెజెండ్ ప్రభాస్ ట్యాగ్స్ ఓ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఆయనను ’ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్’ అనే బిరుదు ఇచ్చారు. ఇప్పుడు మరో సంచలన దర్శకుడు ఆదిత్య ధర్ ఏకంగా ’ది లెజెండ్’ అని ట్యాగ్ ఇవ్వడంతో.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆదిత్య ధర్ లాంటి దర్శకులు ప్రభాస్ పట్ల చూపిస్తున్న ఈ గౌరవం చూస్తుంటే, ఆయన కేవలం ఒక నటుడు మాత్రమే కాదు, ఇండియన్ సినిమాకు ఒక బ్రాండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## అవగాహన కల్పించే నిమిత్తం అరైవ్ అలైవ్ కార్యక్రమం
## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ వెల్లడి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం




రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రజలలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ సందర్భంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 13 నుండి 18 వరకు నిర్వహించనున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం సందర్భంగా సోమవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించడం తప్పనిసరి అని అన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండటం, వాహనం సరిగా ఉండేలా చూసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లలకు కూడా హెల్మెట్ ధరించే అలవాటు చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల్లో ఒక కుటుంబ పెద్దను కోల్పోవడం చాలా బాధాకరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సురక్షితంగా ప్రయాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత మీద రూపొందించిన వివిధ రకాల పోస్టర్లను, ప్రచార రథాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు గాను గ్రామాలు, మునిసిపాలిటీలలో ఇది వరకే రోడ్డు భద్రత కమిటీలు వేసుకోవడం జరిగిందని, వీరి ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 5 నేషనల్ హైవేలు, 2 స్టేట్ హైవేలపై తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను గుర్తించి, వాటి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల్లో జీబ్రా క్రాసింగ్‌లు, స్పీడ్ బ్రేకర్లు, వార్నింగ్ లైన్లు ఏర్పాటు చేసి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. పాఠశాల విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, చిన్నారులు ట్రాఫిక్ నియమాలు పాటించేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్, హెల్త్, విద్యాశాఖ (డీఈఓ), పోలీస్, ఆర్టీవో, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని వివరించారు. జిల్లాలోనే కాకుండా చుట్టుపక్కల వారికి కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ రోడ్డు భద్రత వారోత్సవాల ద్వారా జిల్లాలో ప్రమాదాల సంఖ్య తగ్గి, ప్రజల్లో భద్రతపై చైతన్యం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వారందరి చేత రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమానికి ఏ ఎస్ పి. రమేష్, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, డి టి ఓ లావణ్య, వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ ఆదిరెడ్డి, మోటార్ ఇన్స్పెక్టర్లు కొండయ్య , భాస్కర్ రెడ్డి, చిరంజీవి, గోపీనాథ్, ఉషశ్రీ, సోనుప్రియ, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ లో రోడ్డు భద్రత - నియమాలు పాటించాలని గ్రామ సభ

అక్షర కలం బీబీనగర్




ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం బీబీనగర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో "రోడ్డు భద్రతా - నియమాలు" పాటించాలని ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పెరుగుతున్న వాహన ప్రమాదాలను అరికట్టడం కోసం మరియు ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడం కోసం ఈ గ్రామ సభ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. ప్రాణవాయువు ఎంత ముఖ్యమో, వాహనాల మీద ప్రయాణించేటప్పుడు భద్రతా నియమాలు పాటించడం కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి , మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి , ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి , ఎస్సై రమేష్, గ్రామ పంచాయత్ సెక్రెటరీ ఎండి జాకీర్ , ఉపసర్పంచ్ గోలి నర్సింహ రెడ్డి, వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం,బుర్రి సుదర్శన్, కట్ట వినోద్, సోమశివకుమార్, దేవరపల్లి పృధ్వి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం డి మోయిన్ , పంజాల సదానంద్ గౌడ్ , ఎండి ఇస్మాయిల్, ఎండి అజరుద్దీన్, పొట్ట శరత్, పాశం మైపాల్ ,ఒగ్గు నాగరాజ్, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక యువతకే ఉద్యోగాలివ్వాలి

## తహసిల్దార్ కు బీజేపీ యువమోర్చా వినతి

అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం



నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లి మండలంలోని వివిధ కంపెనీలు, పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ కల్పనలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ?మండల పరిధిలోని పరిశ్రమలలో కనీసం 70 శాతం ఉద్యోగాలను స్థానిక యువతకే కేటాయించాలి అని. పరిశ్రమలు నెలకొల్పడానికి భూములిచ్చిన రైతుల బిడ్డలు, చదువుకున్న యువత నేడు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు బయటి వ్యక్తులకే ప్రాధాన్యత ఇస్తూ స్థానికులను విస్మరించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఆర్ఓ సానుకూలంగా స్పందించారు. ఈ సమస్య తీవ్రతను, యువత డిమాండ్లను వెంటనే జిల్లా కలెక్టర్ కు దృష్టికి తీసుకెళ్లి, తగిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాట చంద్రశేఖర్ ముదిరాజ్ , బెల్లి నరేష్, భరత్, సాయి కృష్ణ యువమోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

# టైగర్ జీవ 'అక్షర యజ్ఞం'.. 50వ పుట్టినరోజున విద్యార్థులకు అండగా!

అక్షరకలం దేవరకొండ



తమ కళా నైపుణ్యంతో, కవిత్వంతో సమాజానికి మేలుకొలుపునిచ్చే ప్రముఖ ఆర్టిస్ట్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత శ్రీ సలికినేని జీవ (టైగర్ జీవ) తన 50వ జన్మదినాన్ని పురస్కరించుకొని సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఆడంబరాలకు దూరంగా, విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలనే ఉద్దేశంతో సోమవారం తవకలాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 'అక్షర కానుక'ను అందజేశారు.

పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో టైగర్ జీవ స్వయంగా పాల్గొని, సుమారు ? 5,000/- విలువైన నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు మరియు ఇతర స్టేషనరీ సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. తన 50వ పుట్టినరోజును ఇలా చిన్నారుల నవ్వుల మధ్య, వారికి ఉపయోగపడే రీతిలో జరుపుకోవడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. హెడ్మాస్టర్ రాజేందర్ రెడ్డి: ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ డి. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "జీవ గారు కేవలం గొప్ప కళాకారుడనే కాకుండా, విద్య విలువ తెలిసిన వ్యక్తి. ఆయన సేవా దృక్పథం ఇతర దాతలకు స్ఫూర్తినిస్తుంది" అని కొనియాడారు. అనంతరం సామాజిక సేవలో ముందుంటున్న జీవ గారిని ఉపాధ్యాయ బృందం శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, పరమేశ్వరి, ఎల్లయ్య, సుభాని, రమేష్, ప్రసాద్‌తో పాటు విద్యార్థులు, వారి తల్లిదం డ్రులు పాల్గొని టైగర్ జీవకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేవరకొండకు త్వరలో జనసేన రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్

అక్షరకలం దేవరకొండ



తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్‌ను ఆ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర చందు నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలపై వారికి వినతి పత్రం అందజేసి, అతి త్వరలో దేవరకొండకు రావాలని కోరారు. అనంతరం చందు నాయక్ మాట్లాడుతూ.. దేవరకొండ ప్రాంతంలో సంత వేలంలో జరుగుతున్న అవినీతి, రైతులకు కనీస సౌకర్యాలు లేకపోవడం, గాజీనగర్ క్రషర్ మిల్లు వల్ల స్థానికులు పడుతున్న ఇబ్బందులను శంకర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు విధిగా సందర్శించాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్
## రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు
## ఏప్రిల్ 15 నుండి కలెక్టరేట్ సిబ్బందికి హెల్మెట్ తప్పనిసరి.. లేదంటే నో ఎంట్రీ
## హాస్టల్ల తనిఖీల నివేదికలను త్వరగా అందించాలి
## ప్రమాదకర ప్రాంతాల్లో నెల రోజుల్లో వార్నింగ్ బోర్డుల ఏర్పాటు
## గ్రామాల్లో కుక్కల వివరాల సేకరణకు ప్రత్యేక ఫార్మాట్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం





మండలాల ప్రత్యేక అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా రబి ధాన్యం సేకరణ పై మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అన్ని మండలాల్లో అధికారులు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్ చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని, ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టే ఎవరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. హాస్టల్ల తనిఖీలలో భాగంగా ఎం ఎస్ ఓ లు ఆర్‌సీవోలు, ప్రిన్సిపాళ్ల ఆయా విభాగాల నుండి నివేదికలను త్వరగా సమర్పించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న కుక్కల సంఖ్యపై సమాచారం సేకరించాలని ,ఫీమేల్, మేల్ కుక్కల వివరాలను ప్రత్యేక ఫార్మాట్‌లో సేకరించి పంపాలని, గ్రామపంచాయతీ ద్వారా డిపివో, మున్సిపల్ కమిషనర్లకు పంపించాలని సూచించారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈనెల 13 నుండి 18 వరకు నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం సందర్భంగా రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఏప్రిల్ 15 నుంచి కలెక్టరేట్ సిబ్బంది తప్పనిసరిగా హెల్మెట్ ధరించి కార్యాలయానికి రావాలని ఆదేశించారు. హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి కార్యాలయంలో ప్రవేశం ఉండదని తెలిపారు. కార్లలో వచ్చే వారు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల వద్ద రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల ముందు జీబ్రా క్రాసింగ్ లైన్లు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడళ్ల వద్ద జీబ్రా లైన్లు, ట్రాఫిక్ నిబంధనల సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యంగా ప్రమాదాలు జరిగే క్రిటికల్ పాయింట్ల వద్ద లైనింగ్ పనులు 3 నుంచి 4 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో 8 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అక్కడ వార్నింగ్ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఈ పనిని ఒక నెలలో పూర్తి చేయాలని సూచించారు. రోడ్డు భద్రతపై గ్రామ స్థాయిలో అవగాహన పెంపొందించేందుకు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని, వార్డ్ ఆఫీసర్ల ద్వారా వార్డ్ కమిటీలు ఏర్పాటు చేసి వాటి జాబితాను మున్సిపల్ కమిషనర్ కు గ్రామపంచాయతీ రోడ్ సేఫ్టీ కమిటీ డీపీఓ కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 71 ఇతర శాఖలకు 55 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత: దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు

## హెల్మెట్ ధరించడం అనివార్యం.. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు
## రోడ్డు సేఫ్టీ కమిటీ ఏర్పాటు

అక్షరకలం దేవరకొండ

రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం మైనంపల్లి గ్రామంలో సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ అధ్యక్షతన రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డీఎస్పీతో పాటు సీఐ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, ఇది ప్రాణ రక్షణ కవచమని పేర్కొన్నారు. మైనర్లకు (చిన్న పిల్లలకు) ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పేపర్లు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరారు. అనంతరం గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణను పర్యవేక్షించేందుకు 'రోడ్డు సేఫ్టీ కమిటీ'లిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలూ నాయక్, పాలకవర్గ సభ్యులు లక్ష్మీ ప్రశాంత్, పులిజాల సంతోష వెంకట్, కొర్ర కిషన్ నాయక్, పులిజాల నాగరాజు, మూడవత్ సోల్డా నాయక్ పాల్గొన్నారు. అలాగే అంగన్‌వాడీ అధికారులు, కార్యకర్తలు భాగ్యలక్ష్మి, కమలమ్మ, బుజ్జి, లచ్చి, కలమ్మ, ధనమ్మ మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# కోటి మందిని కోటీశ్వరులు చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

### డిండి ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం

### వేసవిలో తాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశం

**అక్షరకలం దేవరకొండ**





రాష్ట్రంలోని పేదరిక నిర్మూలనకు, మహిళా సాధికారతకు ఇందిరమ్మ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దేశంలోనే కోటి మందిని కోటీశ్వరులు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ అన్నారు. సోమవారం డిండి ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.

**తాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక నిఘా:**

వేసవి తీవ్రత దృష్ట్యా గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఆదాయం, బడ్జెట్ కు అనుగుణంగా అత్యవసర పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని పేర్కొన్నారు.ప్రతి పేదవాడికి జీవనోపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పనులు ప్రారంభం కాని గ్రామాల్లో వెంటనే పనులు చేపట్టాలని సర్పంచులకు, కార్యదర్శులకు సూచించారు. ఏదుల నుంచి డిండి ప్రాజెక్టుకు నీటిని తరలించి రైతుల కష్టాలు తీరుస్తామని, ఇందిరమ్మ ప్రమాద బీమా ద్వారా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'ను అందుబాటులోకి తెస్తున్నామని, జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు.ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తున్నామని, కొత్త సాండ్ పాలసీ ద్వారా లబ్ధిదారులకు వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు. అనంతరం చెర్కుపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే మండలంలోని 7 గురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేష్, తహసీల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, డీఈ నాగేష్, ఏఓ రహేన, మండల స్థాయి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత.. ప్రాణ రక్షణ: పీఏ పల్లి మండలంలో అవగాహన వారోత్సవాలు ప్రారంభం

### హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని పోలీసుల సూచన

### అంగడిపేట, చిలకమర్రిలో పాల్గొన్న ఎస్ఐ నరసింహులు



**అక్షరకలం దేవరకొండ**

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నేటి నుండి ఈ నెల 18వ తేదీ వరకు నిర్వహించనున్న 'రోడ్డు భద్రతా వారోత్సవాలు' పీఏ పల్లి మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు ఉమ్మడి పీఏ పల్లి మండలంలోని మొత్తం 37 గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామాల పోలీస్ అధికారులు గ్రామసభలను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రమాదాలకు గల కారణాలను వివరిస్తూ.. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, కారు ప్రయాణాల్లో సీట్ బెల్ట్ పెట్టుకోవాలని అధికారులు సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ప్రాణాంతక చర్యలకు దూరంగా ఉండాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. మండల ఎస్ఐ నరసింహులు ఆధ్వర్యంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే అంగడిపేట, చిలకమర్రి, పీఏ పల్లి, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రత్యేకంగా సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. రోడ్డు దాటే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి

### ప్రమాద భీమా, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని కలెక్టరేట్ ఎదురుగా ధర్నా



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని కళాకారులు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజానాట్య మండలి కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేసి, కనీస పారితోషికాన్ని చట్టబద్ధం చేయాలని, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి భద్రతా పథకాలు తక్షణమే అమలు చేయాలని, జిల్లా కేంద్రంలో ప్రత్యేక సాంస్కృతిక భవనం నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు భూషిపాక నర్సింహా, చెక్క వెంకటేష్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి రూ.6 వేలు పెన్షన్ ఇవ్వాలని, సాంస్కృతిక రంగానికి ప్రత్యేకంగా వెయ్యికోట్ల బడ్జెట్ కేటాయించాలని, దేవస్థాన బ్రహ్మోత్సవాల్లో వృత్తి కళాకారులకు ప్రదర్శన అవకాసం కల్పించాలని, వృత్తి కళాకారులకు అవసరమైన పరికరాలను ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రుణాలు ఇవ్వాలని, యువతను సాంస్కృతిక రంగంలోకి ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాని కోరారు. ఈ కార్యక్రమంలో చిరుర్ల లింగం, మూల పోచయ్య, పిట్టల శంకర్, కట్ల యాదగిరి, సోమ నరసయ్య, ఇంజ హేమలత, శ్రీనివాస్, రాజప్ప, మల్లేశం, సరిత, దుప్పెల్లి చౌదరి, రేణుక, సుగుణమ్మ, కృష్ణమ్మ, కవిత, ఎలేంద్ర, రేణుక, సామి, శంకరయ్య, పద్మ, చంద్రారెడ్డి, తేజ, లక్ష్మయ్య, మల్లేశం పాల్గొన్నారు.

# రోడ్ల నియమ నిబంధనలు పాటించండి

### ప్రమాదల బారిన పడకుండా సురక్షితంగా ప్రయాణం చేయండి .. సర్పంచ్ లోడె రఘు

**అక్షర కలం,చౌటుప్పల్:**



సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని జనగాం సర్పంచ్ లోడే రఘు గౌడ్ హెల్మెట్ లేకుండా ప్రయాణించవద్దని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నుండి మన ప్రాణాలను కాపాడుకోవడానికి హెల్మెట్ ధరించడం ఎంతైనా అవసరం అని అన్నారు.వాహనదారులు క్షేమంగా ఉండాలనే ఉద్దేశంతో జనగాం గ్రామంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్ రఘు నిర్వహించారు.బైక్ తీసే ముందు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి అని తెలియజేశారు.చిన్నపిల్లలకు వాహనాలు నడిపే అవకాశం ఇవ్వకూడదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సులను తీసుకోవాలని,రాంగ్ రూట్లలో ప్రయాణించవద్దని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ సెక్రటరీ కొర్ర కిషన్,జనగాం గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, సుక్క యాదయ్య,గొందిగళ్ల యాదయ్య,గడ్డం రాజు,గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు,పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలి

### ఈనెల 13 నుండి 18 వరకు అరైవ్-అలైవ్‌ని విజయవంతం చేయాలి

### భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

### అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్





**యాదాద్రి భువన గిరి అక్షర కలం**

ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను పాటిస్తేనే సురక్షిత ప్రయాణం సాధ్యమౌతుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రం లోని 35 వార్డులో "అరైవ్ -- అలైవ్" కార్యక్రమాన్ని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ, డిఎస్పీ రవీందర్, ఆర్డీవో కృష్ణారెడ్డి, భువనగిరి ట్రాఫిక్ డిఎస్పీ ప్రభాకర్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి సాయికృష్ణ, పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ , పోలీసులు, పట్టణ ప్రజలు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటిస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "99 రోజుల ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న "అరైవ్ -- అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం అందరి పై ఉందని అన్నారు. రోడ్డు భద్రత పై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పౌరులందరూ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వాళ్లని కాపాడాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. నిబద్ధతతో, బాధ్యతతో రోడ్డు ప్రమాదాల నివారణకు తన వంతు కృషి చేయాలని అన్నారు. ప్రజల సహకారం లేకుండా రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించడం సాధ్యం కాదని, అందరూ కలిసి పనిచేసినప్పుడే మంచి ఫలితాలు సాధ్యమౌతాయని ఎంపీ అన్నారు. అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వినియోగించడం వంటి అలవాట్లే ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించడం చాలా బాధాకరమన్నారు.ఈ పరిస్థితిని మార్చడం కోసం ప్రభుత్వం "అరైవ్ -- అలైవ్" వంటి కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు. అరైవ్ -- అలైవ్" వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ప్రమాదకర అలవాట్లను పూర్తిగా మానుకోవాలని, ప్రతి ఒక్కరూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాల పట్ల కూడా బాధ్యత వహించాలని తెలిపారు. హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడానికి పలు కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. అనంతరం జగదేవ్ పూర్ లో గల రోడ్డుగుంతలను అడిషనల్ డీజీపీ మట్టి పోసి పూడ్చారు. అలాగే రోడ్డు పై వస్తున్న వాహన దారున్ని ఆపి హెల్మెట్ డ్రైవింగ్ గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు రోజురోజుకీ పెరిగి పోతున్నాయని ముఖ్యంగా నిర్లక్ష్యం అధిక వేగం హెల్మెట్ వినియోగ లేకపోవడం వల్ల మూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. యువతలో ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర రావు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. ఊరూరా అరైవ్ -- అలైవ్ గ్రామ సభలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, వార్డ్ మెంబర్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# "ప్రజల దాహార్తి తీరేదెన్నడు?"

### భగ్గుమంటున్న ఎండలు

### చండూరులో కానరాని చలివేంద్రాలు!

### "బస్టాండ్, మార్కెట్ ఏరియాల్లో చుక్క నీరు లేదు"

**అక్షరకలం,చండూరు**

భానుడు భగభగమంటున్నాడు. ఏప్రిల్ నెలలోనే ఎండలు ముదురుతుండటంతో చండూరు మండల కేంద్రంతో పాటు శివారు గ్రామాల్లో జనం అల్లాడిపోతున్నారు. ఉదయం 9 గంటలకే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో, మధ్యాహ్నం అయ్యేసరికి రోడ్లన్నీ జనసంచారం లేక వెలవెలబోతున్నాయి.

**దాహార్తితో బాటసారుల ఇక్కట్లు:**


ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఒకవేళ అత్యవసర పనుల మీద బయటకు వచ్చిన బాటసారులు, వాహనదారులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వేసవి కాలం వస్తే స్వచ్ఛంద సంస్థలు, దాతలు లేదా మున్సిపల్ యంత్రాంగం ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసేవారు. కానీ ఈ ఏడాది ఎండలు ఇంతలా ముదురుతున్నా, పట్టణంలో ఎక్కడా చలివేంద్రాల ఆచూకీ కనిపించడం లేదని స్థానికులు వాపోతున్నారు.

**ప్రభుత్వ యంత్రాంగం, దాతలు స్పందించాలి:**

ముఖ్యంగా బస్టాండ్ ఆవరణ, మార్కెట్ ఏరియా మరియు ప్రధాన చౌరస్తాల్లో చలివేంద్రాల అవసరం ఎంతైనా ఉంది. మంచినీటి సదుపాయం లేక ప్రజలు వేల రూపాయలు ఖర్చు చేసి వాటర్ బాటిళ్లు కొనుక్కోవాల్సి వస్తోంది. పేదలు, కూలీల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది.

**ప్రజల విజ్ఞప్తి:**

ఎండలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అధికారులు మరియు స్వచ్ఛంద సంస్థలు స్పందించి వెంటనే పట్టణంలోని ప్రధాన కేంద్రాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పరీక్షా "ఫలితం" జీవితం కాదు..

### ఓటమి విజయానికి తొలిమెట్టు.!
### విద్యార్థుల ప్రాణాలు మార్కులకంటే విలువైనవి
### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ పిలుపు

**అక్షరకలం చౌటుప్పల్**



ఇంటర్మీడియట్ ఫలితాల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న విద్యార్థుల ఆత్మహత్యల ఘటనలపై స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఒక పరీక్షా ఫలితం జీవితాన్ని నిర్ణయించదని, ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత విద్యా వ్యవస్థ మార్కులు, ర్యాంకుల చుట్టూ తిరుగుతుండటంతో విద్యార్థులపై తీవ్ర మానసిక ఒత్తిడి పెరుగుతోందని సురేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు, తల్లిదండ్రులకు పలు కీలక సూచనలు చేశారు.

**పరీక్ష జీవితంలో భాగం మాత్రమే..**

పరీక్షలు జీవిత ప్రయాణంలో ఒక చిన్న ఘట్టం మాత్రమేనని, అవి జీవితం కాదని గుర్తించాలి. మరో అవకాశం ఉంది. ఒకసారి విఫలమైనా సప్లిమెంటరీ పరీక్షల ద్వారా మళ్లీ విజయం సాధించవచ్చు. విద్యారంగంలోనే కాకుండా ఇతర రంగాల్లో కూడా రాణించే అద్భుత అవకాశాలు ఉన్నాయి.

**తల్లిదండ్రుల పాత్ర కీలకం...**

ఫలితాల కంటే ముందే పిల్లలకు మానసిక ధైర్యాన్ని ఇవ్వాలి. "ఫలితం ఏదైనా మేము నీతోనే ఉంటాం" అనే నమ్మకాన్ని కలిగించడం ద్వారా వారి ప్రాణాలను కాపాడుకోవచ్చు. ప్రాణం కంటే పరీక్ష గొప్పది కాదు. ఓటమి అనేది తాత్కాలికమే కానీ జీవితం శాశ్వతం. మార్కులను బట్టి విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేయడం సమాజం మానుకోవాలి.

**ప్రభుత్వానికి విన్నపం..**

విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడటానికి ప్రభుత్వం, చొరవ చూపాలని ఆయన కోరారు. పాఠశాల స్థాయిలో కౌన్సెలింగ్ సెంటర్లు, హెల్ప్‌లైన్ నంబర్లు, విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి జీవితం ఎంతో విలువైనదని, సమాజం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో వ్యవహరిస్తే ఇలాంటి విషాద ఘటనలను అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

### అరైవ్ అలైవ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి
### సిఐ రాములు

**అక్షరకలం, చౌటుప్పల్**

రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే ప్రమాదాలను తగ్గించవచ్చని సిఐ రాములు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్,2026 కార్యక్రమాన్ని సంస్థాన్ నారాయణపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ కమిటీని వేసి గ్రామ ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు,తనిఖీలు, ప్రత్యేక డ్రైవ్‌లు



నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని,ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం నిర్లక్ష్య డ్రైవింగ్,ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనల వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని,వీటిని నివారించేందుకు హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం,వేగ నియంత్రణ,అప్రమత్తత వంటి అంశాలను తప్పనిసరిగా పాటించాలని సిఐ సూచించారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు చెప్పారు. సోమవారం అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలు,యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నరేష్,ఉప సర్పంచ్ మల్లారెడ్డి,పున్నం యాదగిరి,గ్రామపంచాయతీ పాలకవర్గం,ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.



# వ్యర్థాల నిర్వహణలో సిమెంట్ పరిశ్రమల భాగస్వామ్యం అవసరం

### జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్
### ఆర్ డి ఎఫ్ ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఆదేశం
### మునిసిపల్ ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా వినియోగించాలి
### చందనపల్లి, మిర్యాలగూడ డంపింగ్ యార్డుల రీసైక్లింగ్‌పై ప్రత్యేక దృష్టి

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**

మునిసిపల్ ఘన వ్యర్థాలు ముఖ్యంగా బయోడిగ్రేడబుల్, నాన్-బయోడిగ్రేడబుల్ వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ,



వినియోగంపై దృష్టి సారించాలనిజిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కోరారు. సోమవారం మున్సిపల్ వ్యర్థాల బయో డీ గ్రేడబుల్ పైనల్గొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన సిమెంట్ ఫ్యాక్టరీల యాజమాన్యంతో సమీక్ష నిర్వహించారు. మిర్యాలగూడ, చందనపల్లి డంపింగ్ యార్డులలో ఉత్పత్తి అయ్యే ఘన వ్యర్థాల రీసైక్లింగ్‌పై దృష్టి కేంద్రీకరించడం జరిగిందని, ఇటీవల కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు,ఎంఓయూ ప్రకారం చర్యలు చేపట్టాలని సిమెంట్ ఫ్యాక్టరీల యాజమాన్యాన్ని కోరారు. మునిసిపల్ ఘన వ్యర్థాలను ఆర్డిఎఫ్ (రిఫస్ డేరివెడ్ ఫ్యూయల్ )గా వినియోగించాలని తెలిపారు. డంప్ యార్డ్ నుండి 100 కిలోమీటర్ల పరిధిలో ఉన్న పరిశ్రమలు కనీసం 6 శాతం ఆర్ డి ఎఫ్ వినియోగం చేపట్టాలని అన్నారు. అలాగే, సెగ్రిగేట్ చేసిన డ్రై వ్యర్థాలు 20 శాతం కంటే తక్కువ తేమ, 40 మిల్లీమీటర్ల పరిమాణంలో ఉంటే, వాటిని ఏ ఎఫ్ ఆర్ గా వినియోగించాలని తెలిపారు. అదనంగా, మునిసిపల్ ఘన వ్యర్థాల పునర్వినియోగం కోసం ఇతర ప్రత్యామ్నాయ వనరులను కూడా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సిమెంట్ ఫ్యాక్టరీల యాజమాన్యాన్ని ఆదేశించారు. చందనపల్లి డంప్ యార్డ్ నుండి సేకరించిన బయోడిగ్రేడబుల్ ఘన వ్యర్థాలు, ఫ్లై యాష్ నమూనాలను విశ్లేషణ కోసం పంపినట్లు కలెక్టర్ తెలిపారు. వాటి కాలోరిఫిక్ విలువ ఇతర లక్షణాల ఆధారంగా భవిష్యత్ వినియోగంపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లా పరిశ్రమల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి, జిల్లా పరిశ్రమల మేనేజర్ సతీష్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, మై హోమ్, జువారి, దక్కన్, ఇండియన్, అంబుజా, కీర్తి, సాగర్ సిమెంట్ సంస్థల ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# నల్లగొండతో "అనుబంధం" మర్చిపోలేనిది

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు
### న్యాయవాదులతో ఉన్నది కుటుంబ బాంధవ్యం
### మానవతా దృక్పథం ఉన్నచోటే న్యాయం నిలబడుతుంది
### న్యాయమూర్తులు ఎం. నాగరాజు, జి. సంపూర్ణ ఆనంద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**







ఉమ్మడి నల్లగొండ జిల్లాలో న్యాయమూర్తిగా వివిధ హోదాలలో పనిచేసేందుకు లభించిన అవకాశం అమూల్యమైనదని నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు అన్నారు. సోమవారం నల్లగొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా, నల్లగొండ జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సంపూర్ణ ఆనంద్ రంగారెడ్డి జిల్లా కోర్టుకు చైర్మన్, ల్యాండ్ రిఫార్మ్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌గా, అలాగే రెండవ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి కోర్టు, అదనపు సెషన్స్ జడ్జి కోర్టుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ వీడుకోలు సమావేశానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ.సతీష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వివిధ హోదాలలో న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం పనిచేసి వృత్తిరీత్యా బదిలీపై వెళ్లడం అనేది సహజమైన ప్రక్రియలో భాగమైనప్పటికీ, బదిలీపై వెళ్తున్న సందర్భంలో న్యాయవాదులు బాధను వ్యక్తం చేయడం మేము కూడా సహజంగా బాధపడే విషయం అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా న్యాయవాదులతో ఉన్న అనుబంధం మర్చిపోలేనిది అన్నారు. ఈ జిల్లా న్యాయవాదులను చూసి నేను చాలా నేర్చుకోవడం జరిగిందన్నారు. ఈ జిల్లాతో కుటుంబ సభ్యుల మధ్య ఉన్న బాంధవ్యం లాగా నాకు అనుబంధం ఉందన్నారు. న్యాయవాదులు ఆశించిన విధంగానే ఎక్కడ పని చేసినా సత్వర న్యాయం అందే విధంగా కృషి చేస్తానన్నారు. మానవతా దృక్పథం ఉన్నచోట న్యాయం, ధర్మం నిలబడుతుందన్నారు. న్యాయం, ధర్మం పట్ల అంకితభావంతో ప్రతి ఒక్కరం పనిచేయాలన్నారు. ఉన్నతాధికారుల, న్యాయవాదుల సహకారంతో నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతన బిల్డింగ్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ తీసుక రావడం లో శక్తి వంచన లేకుండా పని చేశానన్నారు. లోక్ అదాలత్ లో కూడా నల్లగొండ జిల్లాకు మంచి స్థానం రావడంలో అధికారులు, న్యాయవాదులు అందించిన సహకారం ప్రశంసనీయమన్నారు. ఎక్కడ పనిచేసినా న్యాయ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి జీ సంపూర్ణ ఆనంద్ మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ రిలేషన్స్ కొనసాగించడంలో న్యాయవాదులు అందించిన సహకారంతోనే ఇక్కడ సుదీర్ఘకాలం పని చేయగలిగామని అన్నారు. న్యాయాన్ని,ధర్మాన్ని కాపాడడంలో ఎవరి వంతుగా వాళ్లు పనిచేసినప్పుడే న్యాయవ్యవస్థ పై నమ్మకం ఏర్పడుతున్నారు. సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ జిల్లా న్యాయవ్యవస్థ అభివృద్ధికి ఇద్దరు న్యాయమూర్తులు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం న్యాయవాదులు శాలువాలతో పూల బొకేలతో బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన అశోక్ కుమార్, సీనియర్ న్యాయవాదులు రామచందర్ రావు, మునగాల నారాయణరావు, నూకల నరసింహారెడ్డి, అమరేందర్ రెడ్డి, జి.జవహర్ లాల్, మేడ మోహన్ రెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పజ్జూరి స్వామి గౌడ్, నూకల సంధ్యారాణి, సహాయ కార్యదర్శి సూరేపల్లి అమరావతి, కోశాధికారి ఎండి. ఫిరోజ్, గేమ్స్ సెక్రటరీ నారబోయిన ప్రసన్నకుమార్, సభ్యులు గుర్రం వెంకట్ రెడ్డి, పులిజాల కార్తీక్, రామకృష్ణ, సుమశ్రీ, నాంపల్లి భాగ్యమ్మ, పందుల సైదులు, దువ్వ గీత, ఎం.ప్రగతి, కే ఎన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 13:**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కన్నెపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం సంతోష్ తమ కుటుంబానికి తాతల నుండి వస్తున్న భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ విషయమై విచారించి అట్టి పట్టాను రద్దు చేసి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్సెట్టిపేట మండలం పోతపల్లి (అంకతపల్లి) గ్రామానికి చెందిన ఆపు నూరి రాయలింగు తనకు గ్రామ శివారులో గల భూమి రికార్డులలో పొరపాటు నమోదయిందని, సవరించి పట్టా మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాజీపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన మెండ్రపు లక్ష్మి తన భర్తకు చెందిన భూమిని ఆయన మరణించిన తర్వాత తన భర్త తమ్ముడు అక్రమంగా పట్టా చేసుకొని ప్రభుత్వ లబ్ధి పొందుతున్నారని, ఈ విషయమై విచారించి తనకు రావలసిన వాటాను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మాజీ కో ఆప్షన్ సభ్యుడు అన్వర్ ఖాన్ తన దరఖాస్తులో బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ స్థలం కబ్జా విషయంలో హైకోర్టు డిస్పోస్ ఆర్డర్ అమలు పరచాలని కోరారు. చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన అయిత రామ్ రెడ్డి పత్తి సాగు చేసుకుంటున్న తనకు చెందిన భూమి నూతన రికార్డు పుస్తకంలో నమోదు కాలేదని, నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు మండల కేంద్రానికి చెందిన పిల్లల మద్రి సంధ్య తాను వికలాంగురాలు, వితంతువును అని తనకు ఇల్లు నిర్మించుకునేందుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన చాట్ల సుగుణ తనకు వంశపారంపర్యంగా వస్తున్న భూమిలో సంవత్సరం క్రితం ఇల్లు నిర్మించుకున్నానని, ఈ ఇంటికి నెంబర్, ఎన్‌ఓసి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం ఊరు మందమర్రి గ్రామానికి చెందిన పల్లె మల్లేష్ ఉట్నూర్ ట్రైబల్ కోర్టులో కేసు కొనసాగుతున్న భూమికి సంబంధించి జరుగుతున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో 60



దరఖాస్తులు అందాయని, అందిన ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేవాదాయ శాఖ అధికారులు చేసిన దుశ్చర్యలను.. - విలేకర్ల సమావేశంలో ఖండించిన" లంబాడి ఐక్య వేదిక "

**అక్షర కలం/ ఖమ్మం నగరం:**

ఖమ్మం, సోమవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు విలేకరుల సమావేశంలో భావసంగ్ మహారాజ్ మరియు మ్యారామా భవాని పేర్లని విస్మరిస్తూ మరిపెడ మండల మాకుల తండా మాకుల దేవాలయ దేవాదాయ శాఖ అధికారులు చేసిన దుశ్చర్యలను ఖండిస్తూ లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య స్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. మాకులా దేవాలయ నిర్మాణ మరియు భూమి దాతల మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే సురేందర్ రెడ్డి చెప్పిన విధముగా పోయిన సంవత్సరం ఏప్రిల్ 9 వ తారీకున మ్యారమా భవానీ విగ్రహ ప్రతిష్ట ఆయన చేతుల మీదుగా చేయడం జరిగింది. కానీ ఇప్పటి వరకు గుడి మీద ఎలాంటి శిలాఫలకం కూడా లేకపోవడం శోచనీయం అని తెలియ చేశారు, అలాగే బ్రహ్మోత్సవాల సందర్భముగా గౌరవ సురేందర్ రెడ్డి అలాగే దేవాలయ శాఖ ఉత్తర్వుల ప్రకారం కాలిన శ్రీ మారెమ్మ తల్లి పేరు మీద ప్రచురితం అయిన గోడ పత్రికలు బదులు అయిన వారి పై చర్య తీసుకోవాలని కోరారు. ప్రతి ఆదివారం మరియు జాతర సందర్భముగా వేలాది మంది లంబాడీ భక్తులు భావసంగ్ బావను దర్శించుకొని మొక్కులు చెల్లించి భోగ్ భండార్ కార్యక్రమం చేస్తాము అని తెలియచేశారు, అలాగే పక్కనే ఉన్న మ్యారామ భవానికి యేట పోతులను కోసి మొక్కులు చెల్లిస్తారు అని చెప్పారు ఇక్కడ కేవలం భావసంగ్ బావా కోసం మాత్రమే అలాగే మ్యారమా భవాని కోసం మాత్రమే లంబాడీలు వస్తారు కనుక వారి మనోభావాలు దెబ్బ తీయకుండా అలాగే ఇతర కులాల భక్తుల మనోభావాలు కించపరచకుండా భావసంగ్ బావా పేరు ను అలాగే మ్యారమా భవానీ పేరును ఉన్న పేర్లతో పాటుగా కొనసాగించాలని కోరుతున్నాము చెప్పారు. ఈ కార్య క్రమం లో లైవ్ అడ్వకేట్ విభాగ రాష్ట్ర కార్య దర్శి భూక్యా హరి నాయక్, బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర నాయకులు బానోతు లింగా నాయక్,లైవ్ భద్రాద్రి జోనల్ కోఆర్డినేటర్ జాదవ్ మంగీలాల్ , జిల్లా అడ్వకేట్ విభాగ సెక్రటరీ మణి మాల , బ్లూ ఇండియా పార్టీ జిల్లా నాయకులు హరి నాయక్ ,లైవ్ డోర్నకల్ నియోజక వర్గ అధ్యక్షులు ప్రవీణ్ నాయక్ పాలేరు నియోజక వర్గ అధ్యక్షులు శోభన్ నాయక్ , సేవాలాల్ సేన నియోజక వర్గ ఇంచార్జ్ నరేష్ నాయక్ , లైవ్ బావోజీల సంఘ రాష్ట్ర నాయకులు బానోతు సీతారామ్ నాయక్ లైవ్ మరిపెడ మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్ లు పాల్గొన్నారు.



# హెల్మెట్ ధరించి సురక్షితమైన ప్రయాణం చేయండి: టౌన్ ఏసీపీ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ద్విచక్ర వాహనదారుల ప్రాణ రక్షణ కోసం ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సురక్షితమైన ప్రయాణాలను ప్రోత్సహించేందుకు ఖమ్మం డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో హెల్మెట్ అవగాహన ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బల్లేపల్లి లో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో "హెల్మెట్ ఆన్.. లైఫ్ ఆన్" వంటి నినాదాలతో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుతూ, ప్రమాదాల సమయంలో తల గాయాలు కాకుండా హెల్మెట్ ఎలా రక్షిస్తుందో వివరించారు. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై వెళ్లేట ప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. మనకోసం, మన ఇంటి వాళ్లు ఎదురు చూస్తుంటారని, మన ప్రాణాలు మన కుటుంబానికి ఎంతో ముఖ్యమని గుర్తించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

# సంగారెడ్డి చౌరస్తా లో భారీ అక్రమ కట్టడం

**ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సిటిజన్ గోవింద్.. కబ్జాలపై**

**సీనియర్ సిటిజన్' గోవిందు ఆవేదన**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**

సంగారెడ్డి జిల్లా కేంద్రం అయిన సంగారెడ్డి పట్టణంలో రెండు మూడు సంవత్సరాల నుండి అక్రమ కట్టడాలు ఎలాంటి అంతరాయం లేకుండా.. కొనసాగుతూనే ఉన్నాయా? అనే ప్రశ్నకు జవాబు గా 'అవును నిజమే' అన్నట్టుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. పొన్న శంకర్ రెడ్డి అండ్ గ్రూప్ సభ్యులు కలసి పోతిరెడ్డిపల్లి చౌరస్తా పరిధిలో గల 'రోడ్ ను కబ్జా చేసి, కబ్జా చేసిన స్థలానికి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన బిల్డింగ్' ను చట్టపరంగా డెమాలిష్ చెయ్యాలని, సోమవారం, ప్రజావాణి కార్యక్రమంలో బాధితుడు 'గోవింద్ గౌడ్' జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు పిర్యాదు చేసాడు. అంతేకాకుండా ప్రత్యేక్షంగా, పరోక్షంగా అక్రమార్కులు చేసిన క్రిమినల్ ఆక్టివిటీస్ పై చట్టపరంగా కఠినమైన చర్యల తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను అర్తించాడు. తేదీ: 25-05-2023 నాటి నుండి పొన్న శంకర్ రెడ్డి గ్రూప్ సభ్యులు కలసి సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ పరిధి గల పోతిరెడ్డిపల్లి ప్రాంతంలో అక్రమ కబ్జా, నిర్మాణము నేటి వరకు కొనసాగుతూనే ఉన్నదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అట్టి విషయానికి సంబంధిత మున్సిపల్, ఇరిగేషన్ శాఖ అధికారులు అక్రమదారులతో కుమ్మక్కై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అధికారుల పట్ల అసహనం వ్యక్తం చేసాడు. ఏదేమైనప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ నిన్నటి రోజు వరకు ఓపికతో ఎదురు చూస్తూ ఉండిపోయానని, ఐనప్పటికీ అట్టి అక్రమ కట్టడాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆక్రోశం వ్యక్తపరిచాడు. అక్రమ నిర్మాణాల పనులు 'టౌన్ ప్లానింగ్ విభాగంలో' లంచాల రుచి మరిగిన సంబంధిత అధికారుల అండతో దర్జాగా కొనసాగుతున్నాయని సంగారెడ్డి పట్టణంలో పలు చోట్ల కొనసాగుతున్న నిర్మాణాలను పరిశీలిస్తే? సంబంధిత అధికారులు లంచాలు తీసుకున్నారు కాబట్టి అట్టి వాటికీ కట్టడి చేయలేకపోతున్నారు అనే అనుమానాలు కలుగుతున్నాయి అని ఆయన అన్నారు. పట్టణ ప్రజలకు సేవలు అందించాల్సిన మున్సిపాలిటీ, కొన్నిచోట్ల ప్రజలపై భారం, వేధింపుల కేంద్రాలుగా మారుతున్నాయనే విమర్శలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. తాజాగా వెలుగులోకి వస్తున్న అక్రమ కట్టడాల ఘటనలు మున్సిపల్ వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ అధికారుల బాధ్యత లోపాలను బహిర్గతం చేస్తున్నాయి. ఇటీవల సంగారెడ్డి పట్టణంలో బయటపడిన ఘటనలు చూస్తే, మున్సిపాలిటీ నిర్వాహణలో నిర్లక్ష్యం, అవినీతి, ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉదాహరణకు, సంగారెడ్డి పట్టణాన్ని పరిశీలించినట్లైతే లో మున్సిపల్ కాలనీ పూర్తిగా 'అక్రమ నిర్మాణాలకు రాక్షస కౌగిలి' లాగ సంగారెడ్డి జిల్లా కేంద్రం మారిపోయిందని ఫిర్యాదు ద్వారా తెలుస్తుంది. సంవత్సరాలుగా ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ, మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు దారి తీసింది. ఇక ఆర్థిక అవకతవకల విషయానికి వస్తే, మున్సిపల్ సంస్థల్లో కోట్ల రూపాయల లావాదేవీల్లో అక్రమాలు జరిగాయని ఆరోపణలు రావడం గమనార్హం. నిబంధనలు పాటించకుండా నిధుల దుర్వినియోగం వంటి అంశాలపై విచారణలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే, ప్రజలకు సేవలు అందించాల్సిన మున్సిపాలిటీలు "రాక్షస కౌగిలి"లా మారి, ప్రజలపై భారంగా మారుతున్నాయని స్పష్టమవుతోంది. చిన్న చిన్న పనుల కోసం ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి, అవినీతి లేకుండా పనులు జరగకపోవడం వంటి సమస్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజానికి ఆదోళనకారమే అని చెప్పుకోవచ్చు. ఆ



# బాల్య వివాహాలను అరికట్టాలి

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**గోడ పత్రికల ఆవిష్కరణ**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన' 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, జిల్లా బాలల పరిరక్షణ విభాగం రూపొందించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ సోమవారం ఆవిష్కరించారు. బాల్య వివాహాలు, అక్రమ దత్తతలు పోక్సో చట్టంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యంమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు అమ్మాయిలకు, 21 ఏళ్ల లోపు అబ్బాయిలకు వివాహం చేయడం నేరం. ? బాల్య వివాహాల వల్ల పిల్లల భవిష్యత్తు దెబ్బతినడమే కాకుండా, వారు తీవ్రమైన ఆరోగ్య సమస్యల బారిన పడతారు. వివాహాలను ప్రోత్సహించే తల్లిదండ్రులు, పురోహితులు, బాధ్యులైన ఇతరులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారు కేవలం ప్రభుత్వ గుర్తింపు పొందిన సి ఎ ఆర్ ఎ ద్వారానే చట్టబద్ధంగా దత్తత తీసుకోవాలి. ప్రైవేటు వ్యక్తుల ద్వారా లేదా మధ్యవర్తుల ద్వారా పిల్లలను తీసుకోవడం "అక్రమ రవాణా/అక్రమ దత్తత" కిందకు వస్తుంది. ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. మైనర్లపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కల్పించాలి. పిల్లలకు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' గురించి వివరించి, వారికి రక్షణ కల్పించడంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ గోడ పత్రికలను అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, విద్యా సంస్థలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నా, అక్రమ దత్తతల సమాచారం ఉన్నా లేదా బాలలకు రక్షణ అవసరమైనా వెంటనే చైల్డ్ లైన్ నంబర్ 1098 (టోల్ ఫ్రీ), పోలీస్ హెల్ప్ లైన్ 100 కు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు అందరూ పాల్గొని, బాలల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

# విశ్వమానవుడికి "విశ్వవ్యాప్త" నీరాజనం

**ఖండఖండాల చాటున**

**"భీమ్" నాదం**

**నేడు 135వ**

**అంబేద్క ర్ జయంతి**

**ఐక్యరాజ్యసమితి నుండి అమెరికా వరకు అంబరాన్నంటుతున్న వేడుకలు**

**భారతరత్న ఆశయాలకు ప్రపంచం జేజేలు**

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**








అతడు కేవలం ఒక వర్గానికో, ఒక దేశానికో పరిమితమైన నాయకుడు కాదు... మానవ హక్కుల కోసం పోరాడిన ఒక విశ్వమానవుడు. అతనే భారత రాజ్యాంగ నిర్మాత, జ్ఞాన శిఖరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్. నేడు 135వ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా పండుగలా సాగుతోంది. సామాజిక అసమానతలపై ఆయన సంధించిన అక్షరాయుధం నేడు అంతర్జాతీయ వేదికలపై ప్రతిధ్వనిస్తోంది. ఏప్రిల్ 14ను కేవలం జయంతిగా మాత్రమే కాకుండా, అనేక దేశాలు 'సమానత్వ దినోత్సవం' (ఈక్వలిటీ డే ) గా జరుపుకోవడం విశేషం.

## ప్రపంచవేదికపై బాబాసాహెబ్ ప్రతిభ...

ఐక్యరాజ్యసమితి (యూ ఎన్ )లో ప్రత్యేక గౌరవం. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో ప్రతి ఏటా బాబాసాహెబ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో అంబేద్కర్ చూపిన సామాజిక మార్గం ఎంతటి కీలకమో ప్రపంచ దేశాల ప్రతినిధులు ఈ సందర్భంగా చర్చించనున్నారు.

## అమెరికాలో ఈక్వాలిటీ డే.

అమెరికాలోని కొలరాడో, మిచిగాన్ వంటి పలు రాష్ట్రాలు ఏప్రిల్ 14ను 'సమానత్వ దినోత్సవం'గా ప్రకటించాయి. చికాగో, వాషింగ్టన్, న్యూయార్క్ నగరాల్లోని భారతీయ ప్రవాసులు 'జ్ఞాన యాత్ర' పేరుతో భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నారు.

## కెనడాలో 'దళిత చరిత్ర మాసం'...

కెనడా ప్రభుత్వం ఇప్పటికే ఏప్రిల్ నెల మొత్తాన్ని 'దళిత చరిత్ర మాసం'గా గుర్తించింది. బ్రిటిష్ కొలంబియా ప్రావిన్స్‌లో అంబేద్కర్ జయంతి వారోత్సవాలు అధికారికంగా జరుగుతున్నాయి.

## లండన్ 'అంబేద్కర్ హౌస్'లో నివాళులు...

బాబాసాహెబ్ లండన్‌లో నివసించిన గృహం (అంబేద్కర్ హౌస్ ) నేడు ఒక చారిత్రక క్షేత్రం. ఇక్కడ బ్రిటన్ పార్లమెంట్ సభ్యులు, విద్యావేత్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నారు.

## భారతదేశంలో జనప్రభంజనం...

దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన నీలి జెండాలు రెపరెపలాడుతున్నాయి. చైత్యభూమి (ముంబై) లక్షలాది మంది అనుయాయులు బాబాసాహెబ్ స్మృతి చిహ్నం వద్దకు చేరుకుని అంజలి ఘటిస్తున్నారు. దీక్షాభూమి (నాగ్‌పూర్) బౌద్ధ ధమ్మ దీక్ష తీసుకున్న ఈ పవిత్ర స్థలంలో శాంతి మంత్రం మార్మోగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్‌లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేసింది. ప్రతి గడపలోనూ 'జై భీమ్' నినాదం వినిపిస్తోంది.

## జ్ఞానమే అసలైన ఆయుధం...

ఆయన రాసిన పుస్తకాలు, ముఖ్యంగా 'అనిహిలేషన్ ఆఫ్ కాస్ట్' వంటి గ్రంథాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. "బోధించు సమీకరించు, పోరాడు" అనే ఆయన పిలుపు నేటి డిజిటల్ యుగంలోనూ సమానత్వ పోరాటానికి దిక్సూచిగా నిలుస్తోంది. ఆర్థికవేత్తగా, న్యాయకోవిదుడిగా, సామాజిక విప్లవకారుడిగా ఆయన వేసిన పునాదులే నేడు భారతదేశాన్ని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టాయి. అందుకే, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నేడు ఒక కులానికో, మతానికో పరిమితం కాకుండా, మనిషిని మనిషిగా గౌరవించే ప్రతి హృదయం జరుపుకునే అంతర్జాతీయ పండుగగా మారింది.

# పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 13:**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం రాజగోపాల్ పేట్ ఎంపీటీసీ చందు తల్లి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం బద్ది పడగ మాజీ ఎంపీటీసీ ఎడ్ల నరసింహారెడ్డి తల్లి మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి పగడ సానుభూతిని తెలియజేసి ధైర్యంగా ఉండాలని అన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి వి ఆర్ ఆర్ టీం సభ్యులు



**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 13:**

నంగునూరు మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన గౌరబోయిన లింగం కుమారుడు ఆక్సిడెంట్ లోమృతి చెందడం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వంగ రాజేశ్వర్ రెడ్డి ఈ విషాద వార్తను తెలియచేయగ మృతుని కుటుంబానికి తక్షణ సాయం కింద రూ.5,000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని చెప్పడం జరిగింది.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 :**

కొండపాక మండలం దుద్దేడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 14న ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు, ఎస్ఎస్సీ--2026 బోర్డు మార్గదర్శకాల మేరకు ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. మిగిలిన పరీక్షలను కూడా ఇదే విధంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఏప్రిల్ 15, 16 తేదీల్లో నిర్వహించనున్న లాంగ్వేజ్--1, లాంగ్వేజ్--2 పరీక్షలతొ పదవతరగతి పరీక్షలు ముగిసిపోనున్నందున, అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేయాలని, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పూర్తిగా నిషేధించాలని, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షా గదుల్లో ఎలాంటి పుస్తకాలు, చార్ట్‌లు లేకుండా పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని, ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# నిరంతరాయంగా 1.2 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి



**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 13:**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగనూరు మండలం నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉత్పత్తిలో సరికొత్త మైలురాళ్లను అధిగమిస్తోంది.ఇటీవల సీఎం చేతుల మీదుగా ప్రారంభమైన ఫ్యాక్టరీ 22 రోజుల వ్యవధిలోనే మొత్తం 5,420 మెట్రిక్ టన్నుల ఎఫ్.ఎఫ్.బి ప్రాసెసింగ్‌ను పూర్తి చేసింది.గరిష్ట సామర్థ్యమైన రోజుకు 600 మెట్రిక్ టన్నుల ప్రాసెసింగ్‌ను సాధించడం విశేషం.కేవలం ప్రాసెసింగ్ మాత్రమే కాకుండా, ఫ్యాక్టరీలో 1.2 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కూడా సమర్థవంతంగా కొనసాగుతోంది.సిబ్బంది సమన్వయం,అంకితభావం వల్లే ఈ అద్భుతమైన పురోగతి సాధ్యమైందని యాజమాన్యం ప్రకటించింది.

# నూనె కుమార్ కు బి.పి మండల్ అవార్డు ప్రదానం



**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 13:**

బిసి ల పితామహుడు, బిసి ల ఆరాధ్య దైవం, మాజీ బిసి కమిషన్ చైర్మన్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ మండల్ వర్ధంతి సందర్భంగా బహుజనుల రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఈరోజు బిసి లు మరియు వెనక బడిన తరగతుల సమస్యల పట్ల అను నిత్యము పోరాడుతున్న బి ఆర్ స్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ కు బి పి మండల్ అవార్డు ప్రధానం చేశారు.బి.పి. మండల్ అవార్డు అందుకున్నా నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ బి పి మండల్ వర్ధంతి సందర్భంగా ఈరోజు హైదరాబాద్ లో నాకు బి పి మండల్ అవార్డు రావడం సంతోషం గా ఉంది అన్నారు.ఈ అవార్డు రావడంతో ఇంకా బాధ్యత పెరిగిందని ప్రజా సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేస్తూ బీసీల అభివృద్ధి కోసం అభ్యున్నతి కోసం రిజర్వేషన్ల కోసం తీవ్రంగా పోరాడుతామని అన్నారు.

# నేడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

భారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి పి. సాహితీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి జరుపుటకు ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె తెలిపారు. కావున యాదాద్రి భువనగిరి జిల్లా అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు మరియు దళిత సంఘాల, స్వచ్ఛంద సంస్థల, ప్రజాసంఘాల నాయకులు సకాలంలో హాజరై అంబేద్కర్ కు నివాళులు అర్పించాలని ఆమె కోరారు.

# పేదోడి సొంతింటి కళ ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం

## కాసరం పల్లిలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ,చిన్నకోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 13:**



సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం ఎల్లయ్యపల్లీ గ్రామపంచాయతీ మధిర కాసారం పల్లీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అయినటువంటి బొల్లం లావణ్య, శ్రీనివాస్ రెడ్డిల గృహప్రవేశనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజక వర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ ఏఎంసి చైర్మన్ మీసం మహేందర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి సారధ్యంలో పేదోడి సొంతఇంటి కళ నెరవేర్చలానే సంకల్పంతో చిన్నకోడూరు మండలంలోని వున్నా అన్నీ గ్రామపంచాయతీలకు ఎలాంటి పైరవిలకు తావు లేకుండా, పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు మొదటి విడతగా సుమారు గా 500 కు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా నిజమైన అర్హులు ఇంకా ఉంటే కూడా వచ్చే 2 వ విడుతలో కూడా అవకాశం కల్పించి పక్క ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు మరియు పేదోడి సొంతింటి కళ నెరవేరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బుస్సా రాజశేఖర్, ఎల్లయ్య పల్లి ఉప సర్పంచ్ మీసం రాజు మౌనిక, వార్డ్ మెంబర్ ఉడుత జయంత్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడుత ప్రశాంత్, మాసం శేషు, ఉడుత వేణు డైరెక్టర్లు నముండ్ల వినోద్ , రాజవర్ధన్ రెడ్డి, విజయ్ రెడ్డి, పాకాల భూపతి రెడ్డి, రాగుల అశోక్, మహేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సందబోయిన పరిశరములు , ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ పొన్నాల రాజేష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ ఎదగని లహార్, సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్, నంగునూరు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ తప్పెట శంకర్,టౌన్ ప్రెసిడెంట్ అత్తు ఇమామ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వహబ్, సీనియర్ నాయకులు కాలిమొద్దీన్, ఎర్ర మహేందర్, రాకేష్, పాల్గొనడం జరిగింది.

# రాజ్యాంగ శిల్పి డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్



అంబేద్కర్ తల్లిదండ్రులు బీమా భాయ్, తండ్రి రాంజీసక్ పాల్. వీరిది మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా. రాంజీసక్ పాల్ మధ్యప్రదేశ్ లో ఉద్యోగం చేశాడు. అక్కడ "మౌ" అనే గ్రామంలో పద్నాలుగవ సంతానంగా అంబేద్కర్ జన్మించాడు. అంబేద్కర్ చిన్నప్పటినుండి పఠనాభిలాషి, ఆలోచనాపరుడు. ఎవరేమన్నా ఎదిరించే ధైర్య సాహసాలు కలవాడు. చదువుకోవడానికి బడికి వెళ్తే దూరంగా కూర్చోబెట్టారు.. మంచినీళ్ల కోసం బావి దగ్గరికి వెళ్తే ముట్టరాదన్నారు. ప్రయాణం కోసం బండి ఎక్కితే మధ్యలో దించి అవమానించారు. అయినా ఒడిదుడుకులన్నీ ఎదుర్కొని ఆత్మవిశ్వాసంతో ముందడిగేసి . అనేక అవమానాలు ఎదుర్కొంటూనే 1907 లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశాడు. మరాఠీ రచయిత కేలూస్కార్, గౌతమ బుద్ధుని జీవిత చరిత్రను బహుమతిగా ఇచ్చి అంబేద్కర్ ను ఉన్నత విద్య చదివేందుకు ప్రోత్సహించాడు. ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని బోధించిన బౌద్ధం నుండే స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం అనే విలువైన మాటల్ని గ్రహించానని అంబేద్కర్ ప్రకటించాడు. ఈ అంశాలు ప్రతి ఒక్కరికి లభించిన నాడే సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షించాడు. పుస్తక పఠనాన్ని లండన్ లైబ్రరీలోని గ్రంథాలెన్నింటినో చదివాడు. న్యాయవాద వృత్తిలో ప్రవేశించి ఒకవైపు పేదలందరికీ న్యాయం అందిస్తూనే మరోవైపు అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతి కోసం శ్రమించాడు. ముంబై లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా నామినేట్ అయి వివిధ సమావేశంలో కమిటీల్లో కీలకపాత్రను పోషించాడు. సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్ విద్యకు,అత్యంత ప్రాధాన్యత నిచ్చాడు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆ రోజుల్లోనే కాంక్షించిన దార్శనికుడు అంబేద్కర్.తన వంటి వారందరికో సమన్యాయం దక్కాలని శ్రమించిన రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్. ఆయనలోని ఆత్మవిశ్వాసం,నిరా డంబరత, ప్రతిఘటనా చైతన్య, నిరంతర పఠనాభిలాషి,సునీశిత, పరిశీలన. తపన నేటి బాలబాలికలకు, అత్యంత అవసరం. ఆత్మగౌరవానికి ఎనలేని ప్రాధాన్యతమిచ్చిన అంబేద్కర్ గంభీరథ, సున్నితత్వం కలగలిగిన గొప్ప మానవతవాది.

ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా.

దేవులపల్లి రమేశ్.
సిద్దిపేట, నంగునూర్
9963701294

# ఇల్లందు పురపాలక సమావేశ మందిరంలో శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన నలుగురు కో ఆప్షన్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక.

**అక్షర కలం / ఇల్లందు.**



కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సమయంలో ఇల్లందు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రశాంత వాతావరణంలో ఐక్య స్వరంతో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఇల్లందు పురపాలక సమావేశ మందిరంలో సోమవారం పట్టణంలోని 24 మున్సిపల్ కౌన్సిలర్లలో ఒక్కరు తప్ప 23 మంది మున్సిపల్ కౌన్సిలర్ల హర్షధ్వనాల మధ్య సీనియర్ కాంగ్రెస్ పట్టణ నాయకులు మడుగు సాంబమూర్తి, సీనియర్ మాజీ కౌన్సిలర్ ఆజాం, పర్రె స్వర్ణలత, షేక్ హసీనాలను ఎన్నుకున్నారు. అనంతరం శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ మంచి వాతావరణంలో ప్రశాంతంగా ఏకగ్రీవంగా కౌన్సిలర్ లు అందరు నలుగురు సభ్యులను కోఆప్షన్ సభ్యులుగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందని శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఇల్లందు పట్టణ అభివృద్ధికి తరతమ బేధం లేకుండా కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఇల్లందు ప్రాంత అభివృద్ధియే కాకుండా అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను చేరవేసేందుకు నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ గణేష్, మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, 23 మంది కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి కథలు, కవితలకు ఆహ్వానం

- 8వ వార్షికోత్సవ సభలో విజేతలకు నగదు బహుమతులు ఇస్తాం
- వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

వురిమళ్ల ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా 2026 సంవత్సరానికి గాను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించనున్న కథలు, కవితల పోటీలకు రచనలు ఆహ్వానిస్తున్నట్లు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో ప్రథమ బహుమతి 5 వేలు, ద్వితీయ బహుమతి 4 వేలు, తృతీయ బహుమతి 3 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రెండు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నామని, ఒక్కో బహుమతికి వెయ్యి రూపాయల చొప్పున ఇస్తామని తెలిపారు. కథ చేతిరాతలో 5 పేజీలు, డిటిపి చేసి పంపిస్తే 3 పేజీలకు మించరాదని సూచించారు. ఏదైనా సామాజికాంశం మీద కథ ఉండాలని, హామీ పత్రం విడిగా రాసి జత చేయాలని సూచించారు.

వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో ప్రథమ బహుమతి 4 వేలు, ద్వితీయ బహుమతి 3 వేలు, తృతీయ బహుమతి 2వేలతో పాటు కన్సోలేషన్ బహుమతులను రెండింటికి వెయ్యి రూపాయల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. కవిత 25 లైన్లకు మించరాదని, ఏదైనా సామాజికాంశం మీద కవిత రాయాలని, హామీ పత్రం విడిగా జత చేసి పంపించలని సూచించారు. వీటితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న వారిని ఎంపిక చేసి 'భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం' స్మారక పురస్కారంతో పాటు పది వేల నగదు బహుమతిని అందచేయనున్నట్లు తెలిపారు. అక్షరాలతోవ సాహిత్య సంస్థ సహకారంతో జరిగే వురిమళ్ల ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ సభలో విజేతలకు బహమతులు, పురస్కారాలు అందచేయనున్నట్లు తెలిపారు. కథలు, కవితలను మే 15, 2026 తేదీ నాటికి భోగోజు ఉపేందర్‌రావు, ఇంటి నెం.11-10-694/5, బురహాన్‌పురం, ఖమ్మం అనే చిరునామాకు పంపించాలని కోరారు. పూర్తి వివరాలకు 9441815722 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.



# చౌడాలమ్మ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు కి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ అధ్యక్షుడు నూనె కుమార్

**అక్షర కలం సిద్దిపేట ఏప్రిల్ 13:**

ఈనెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకు దుద్దెడ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగే చౌడాలమ్మ విగ్రహ ప్రతిష్ట మరియు దేవతా కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా ఆహ్వాన పత్రిక డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రివర్యులు హరీష్ రావుకి చౌడలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్ మరియు యాదవ సంఘం నాయకులు కురాటి బాలమల్లు యాదవ్ అందజేయడం జరిగింది.



# నేడే అంబేద్కర్ జయంతి.....

**మనం ఒక మహానుభావుడిని మాత్రమే గుర్తు చేసుకోవడం కాదు... ఒక ఆలోచనను, ఒక విప్లవాన్ని, ఒక దిశను స్మరించుకుంటున్నాం డాక్టర్ బి అంబేద్కర్ అయన జీవితమంతా ఒకే లక్ష్యం కోసం పోరాడింది సమానత్వం, స్వేచ్ఛ, గౌరవం. డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్, భారతదేశానికి చెందిన న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిగా పేరు గాంచాడు. అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రామాబాయి, రాంజీ సక్పాల్ దంపతులకు జన్మించాడు. అతని తండ్రి రాంజీ సక్పాల్ బ్రిటిష్ సైన్యంలో సుబేదారుగా పనిచేశాడు. అంబేద్కర్ తన 6వ ఏటనే తల్లిని కోల్పోయాడు.**

తరువాత అతని సంరక్షణ కోసం అతని అత్తవారు చూసుకున్నారు.అంబేద్కర్ విద్యను సాధికారత, సామాజిక పురోగతికి ఒక మార్గంగా భావించారు. అణగారిన వర్గాలలో విద్యను వ్యాప్తి చేయడానికి 1923లో 'బహిష్కృత హితకారిణి సభ'ను స్థాపించారు. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా, ప్రజాస్వామ్య రూపకర్తగా పేరు గాంచాడు. అతను రాజ్యాంగంలో సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి సూత్రాలను ప్రతిష్టించాడు. మనం ఒకసారి గతాన్ని పరిశీలిస్తే, రాజ్యాంగం రాకముందు దళితుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుంది. అప్పుడు దళితులకు మానవ హక్కులు కూడా లేవు. సమాజంలో చోటు లేదు, దేవాలయాల్లో ప్రవేశం లేదు, విద్య అందుబాటులో లేదు, ఉద్యోగం అనే మాట దూరం. "అంటరాని" అనే ముద్రతో జీవితం గడపాల్సి వచ్చేది.

కానీ రాజ్యాంగం వచ్చిన తర్వాత ఒక పెద్ద మార్పు వచ్చింది. సమానత్వం చట్టంగా మారింది, హక్కులు అందరికీ ప్రకటించబడ్డాయి, రిజర్వేషన్లు ద్వారా విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు తెరుచుకున్నాయి. అయితే మనం మనస్ఫూర్తిగా అంగీకరించాల్సిన విషయం ఏమిటంటే ఈ మార్పు పూర్తిగా జరగలేదు. చట్టాలు ఉన్నా, వాటి అమలు అసంపూర్ణంగా ఉంది. ఇంకా వివక్ష ఉంది, ఇంకా అన్యాయం జరుగుతోంది.అంబేద్కర్ మనకు ఇచ్చిన ప్రాథమిక హక్కులు సమానత్వం, స్వేచ్ఛ, మత స్వేచ్ఛ ఇవి భారత ప్రజాస్వామ్యానికి పునాది. దళితులకు రిజర్వేషన్లు అమలు అయ్యాయి, విద్యలో అవకాశాలు పెరిగాయి, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం వచ్చింది. కానీ అదే సమయంలో నిజమైన సామాజిక సమానత్వం ఇంకా సాధ్యం కాలేదు. ఎందుకంటే సమస్య చట్టాల్లో సమస్య సమాజపు ఆలోచనలో ఉంది. రాజకీయ సంకల్పం లోపించింది, వ్యవస్థలో మార్పు పూర్తిగా రాలేదు. రికీ మతాన్ని ఎంచుకునే హక్కు ఇచ్చింది. కానీ దళితుల విషయంలో అది పరిమితమైంది. మతం మారితే కొన్ని హక్కులు కోల్పోయే పరిస్థితి ఉంది. ఇక్కడ ఒక ముఖ్యమైన ప్రశ్న క్రైస్తవ మతాన్ని ఆచరించడం ఒక రాజకీయ పరిష్కారమా? ఈ ప్రశ్నకు సమాధానం లోతుగా ఆలోచించాలి. వ్యక్తిగతంగా మతాన్ని ఎంచుకోవచ్చు, కానీ అది పూర్తి పరిష్కారం కాదు. ఎందుకంటే సమస్య మతంలో కాదు... సమస్య రాజకీయ నిర్మాణంలో ఉంది. రాజకీయ సమస్యకు రాజకీయ పరిష్కారమే అవసరం. ఇప్పుడు మన దేశ పరిస్థితి గురించి ఆలోచిద్దాం. సహజ సంపదలతో నిండిపోయిన దేశం ఇది. అయినా ఎందుకు పేదరికం ఇంత ఎక్కువగా ఉంది?చాలామంది కారణంగా జనాభాను చెబుతారు. కానీ అదే జనాభా చైనాలో కూడా ఉంది. అయినా చైనా ప్రపంచంలో అగ్రస్థానానికి పోటీ పడుతోంది. అయితే



భారతదేశంలో సమస్య ఏమిటి? సమస్య కుల వ్యవస్థ. ప్రపంచంలో ఎక్కడా లేని ఈ కుల వ్యవస్థ భారతదేశాన్ని లోపల నుంచే బలహీనపరుస్తోంది. టాలెంట్ ఉన్నవాడు కింద కులంలో పుట్టినా, అతని ప్రతిభ బయటకు రాకుండా అణచివేయబడుతుంది.

టాలెంట్ లేని వాడు పై కులంలో పుట్టినా, అతనికి ప్రత్యేక గౌరవం దక్కుతుంది.ఈ విధమైన అసమాన వ్యవస్థలో అభివృద్ధి సాధ్యం కాదు. కులం ఆధారంగా నిర్మితమైన ఈ సామాజిక నిర్మాణం దేశాన్ని విభజిస్తోంది. గతంలో దేశం విభజనకు దారితీసిన శక్తులు ఎలా పనిచేశాయో మనం చూశాం. భవిష్యత్తులో కూడా ఇదే కొనసాగితే దేశ సమగ్రతకు ప్రమాదం ఉంది. అందుకే అంబేద్కర్ గారు స్పష్టంగా చెప్పారు. కుల వ్యవస్థ అంతరించాలి. సమానత్వం రావాలంటే కులం అనే గోడ కూలాలి. ఇప్పుడు దళితులు ఆర్థికంగా ఎదగాలంటే ఏమి చేయాలి? విద్యను ఆయుధంగా తీసుకోవాలి. నైపుణ్యాలను పెంచుకోవాలి. ఉద్యోగాలకే పరిమితం కాకుండా వ్యాపార దిశగా ముందుకు వెళ్లాలి. సమూహంగా ఆర్థిక వ్యవస్థను నిర్మించాలి.కానీ ఇవన్నీ సాధ్యమవ్వాలంటే ఒక ముఖ్యమైన అంశం అవసరం రాజకీయ శక్తి. అందుకే అంబేద్కర్ గారు చెప్పారు "పొలిటికల్ పవర్ ఇస్ ద మాస్టర్ కీ . అంటే రాజకీయ శక్తి లేకపోతే ఏ సమస్యకీ పూర్తి పరిష్కారం ఉండదు.మరి దళితులు ఏమి చేయాలి? కేవలం ఓటు వేయడం సరిపోదు. కేవలం సంఘాలు ఏర్పాటు చేయడం సరిపోదు.ఇక్కడ బాబాసాహెబ్ మాటను కోట్ చేస్తున్నా చూడండి. "షెడ్యూల్డ్ కులాలవారు మూడవ పార్టీగా ఏర్పడి అధికారాన్ని నియంత్రిస్తూ బేరసారాలాడే శక్తిని పెంపొందించుకోవాలని నేను సలహా ఇస్తాను. వేరే పార్టీలలో చేరి అనుచరులుగా మారడం ద్వారా ప్రయోజనాలు ఉండవు. అలా చేరినందువలన పదవులొస్తాయి కానీ అధికారం రాదు." మూడవ ప్రత్యామ్నాయం అవసరమా? అవును, అవసరం ఉంది. కానీ అది కేవలం పేరుకే కాకుండా, స్పష్టమైన సిద్ధాంతం, బలమైన నాయకత్వం, ఐక్యమైన ప్రజాబలం మీద నడవాలి. చివరిగా, బాబాసాహెబ్ గారికి నిజమైన నివాళి ఏమిటి? ఆయన ఫోటోకు పూలు వేయడం కాదు. ఆయన ఇచ్చిన రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయడం.

సమానత్వాన్ని సాధించడం. రాజకీయ శక్తిని సాధించడం. రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ఉన్న ఏ ఆలోచన అయినా తిరస్కరించాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.ముఖ్యంగా మనం గుర్తుంచుకోవాల్సిన విషయం సంఘాలు మాత్రమే సరిపోవు, చర్చలు మాత్రమే సరిపోవు, మార్పు రావాలంటే బాబాసాహెబ్ చెప్పినట్టు మనకొక సొంత ప్రత్యామ్నాయ పార్టీ ఉండాలి. ఆ పార్టీ ద్వారా మనం రాజకీయాలు చేసి చట్టసభల్లోకి వెళ్ళాలి. అలా అధికారం లోకి రావాలి.చివరిగా "బాబాసాహెబ్ మనకు మార్గం చూపించారు... ఇప్పుడు ఆ మార్గంలో నడవడం మన బాధ్యత. హక్కులు మనకు లభించాయి. ఇప్పుడు ఉన్న ప్రదాన రెండు పార్టీలకు దీటుగా మనకంటూ సొంతగా మూడవ ప్రత్యామ్నాయ పార్టి కావాలి. ఆ పార్టి ద్వారా అధికారాన్ని సాధించడం మన లక్ష్యం.అధికారమే మార్పు
సమానత్వమే మన గమ్యం."

కుంటి ముత్తయ్య రిపోర్టర్...
మెదక్/ కొల్చారం (అక్షర కలం)

# రహదారి భద్రత పాటిస్తేనే సురక్షిత ప్రయాణం

**ఫంక్షన్లలో హెల్మెట్లను బహుమతిగా ఇవ్వండి.**

**క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించే పౌరులకు ప్రోత్సాహకం.**

**అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

అక్షరకలం ప్రతినిధి

ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను పాటిస్తేనే సురక్షిత



ప్రయాణం చేయవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల నేపథ్యంలో సోమవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైన అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంగా గద్వాల అనంత ఫంక్షన్ హాల్లో రహదారి భద్రతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే రోడ్ సేఫ్టీ పై వారోత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి గ్రామంలో







రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని నిబంధనలను పాటిస్తూ ప్రయాణాలు చేయాలని సూచించారు. మద్యపానం చేసి వాహనాలు నడపరాదని, మొబైల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. యువత తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న తర్వాతే వాహనాలను నడపాలని, ఫంక్షన్లలో హెల్మెట్లను, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవడానికి అయ్యే ఫీజుల రుసుములను బహుమతిగా ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రులకు తీసుకెళ్లే పౌరులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగదు ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. రహదారి ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు నగదు రహిత చికిత్స నిమిత్తం రూ.1.5 లక్షలు ఇచ్చే పథకాన్ని ప్రభుత్వం త్వరలోనే అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తుందన్నారు. జిల్లాలో ఏడాదికి సుమారు 400కు పైగా రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు రహదారి ప్రమాదాలు చాలా తక్కువగా జరిగేవని, ప్రస్తుతం యాక్సిడెంట్స్ సర్వసాధారణమైనాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతుకుల రోడ్లపైనే కాకుండా జాతీయ రహదారులపై కూడా పెద్ద సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రహదారులు బాగుంటేనే వాహనదారులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోగలుగుతారన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు కూడా రహదారుల విషయంలో దృష్టి పెట్టి ప్రమాదాల నివారణకు తమ వంతుగా కృషి చేయాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం చేయవచ్చు అంటారు కాబట్టి సంబంధిత అధికారులు ఫిట్నెస్ ఉన్న బస్సులు నడపాలని, మారుమూల ప్రాంతాలకు కూడా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. బస్సులు తిరగని గ్రామాలకు ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిసి అధికారులు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఆర్టీసీ పై నమ్మకం పెరిగేలా వ్యవహరించాలని సూచించారు. రహదారి భద్రతపై ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో పనిచేయకుంటే ప్రయోజనం లేదన్నారు. రహదారి ప్రమాదాలను నివారించేందుకు పౌరులు తగు జాగ్రత్తలు పాటించడమే కాక, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రజలకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కలిగిస్తూ గ్రామ సభలు నిర్వహించామన్నారు. చిన్నపిల్లల నుంచి ప్రతి ఒక్కరూ ఏదో ఒక అవసరం కోసం ప్రయాణాలు చేయాల్సి వస్తుంది కాబట్టి రహదారి భద్రత ముఖ్యమైన అంశంగా పేర్కొన్నారు. వాహనాలపై వెళ్లే పౌరులు, రహదారులు దాటే పాదచారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనం నడిపే వారే కాక వెనుక కూర్చున్న వ్యక్తులు కూడా హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. పోలీసు శాఖతోపాటు సంబంధిత శాఖల సమన్వయంతో వారం రోజులపాటు రహదారి భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, డిఎస్పి మొగిలయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నో -హెల్మెట్ ..నో ఎంట్రీ నందగోకుల్...

## - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్/ కొల్చారం ఏప్రిల్ 13(అక్షర కలం):-

ప్రజా పాలనాబి ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మెదక్ జిల్లాలో ఉన్న 492 గ్రామపంచాయతీలలో గ్రామ సభల









ద్వారా అరైవ్‌బి అలైవ్ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాలవర్గం ఏకగ్రీవ తీర్మానం మేరకు వినూత్నంగా నో ఎంట్రీ బినో హెల్మెంట్ నందగోకుల్ అనే కార్యక్రమనికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమనికి మెదక్ కలెక్టర్ ప్రతీమాసింగ్, ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరుయ్యారు. వారికి గ్రామస్తులు పూలు చళ్ళుతు ఘన స్వాగతం పలికారు. అనంతరం హెల్మెంట్ లు పెట్టుకుని ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించరు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ప్రాణ రక్షణ ధ్యేయంగా నంద గోకుల్ గ్రామస్తులు చేసిన ఆలోచన బాగుందని జిల్లా ప్రజలు అందరు నందగోకుల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని గ్రామ పంచాయతీలలో నో హెల్మెంట్ బినో ఎంట్రీ అనే కార్యక్రమన్ని చెపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇంట్లో నుంచి బయటకు వెల్లిన వ్యక్తి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలంటే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. శిరస్త్రాణం (హెల్మెట్), సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఖచ్చితంగా శిరస్త్రాణం ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపకూడదు అని సూచించారు.మెదక్ ఎస్పీ డి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1,70,000 మంది రోడ్డు ప్రమాదాల ద్వారా మృతి చెందితే.. తెలంగాణలో 7000 మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.. మెదక్ జిల్లాలో హత్యలు అత్యాచారాలు మెదక్ జిల్లాలో సంవత్సరంలో 30 జరిగితే.. రోడ్డు ప్రమాదాల ద్వారా350 మరణాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశాడు.రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం మద్యం సేవించి వాహనాలు నడపడం సీటు బెల్టు పెట్టుకోకపోవడం తదితర కారణాలవల్ల చాలామంది మృత్యువాత పడుతూ కుటుంబాలకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ నందగోకుల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని హెల్మెట్ ధరిస్తూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు. హెల్మెట్ వాడకం పై ఓ కానిస్టేబుల్ మిమిక్రీ అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ తాసిల్దార్ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి దేవకుమార్, సర్పంచ్ పాతూరు భాను , ఎంపీడీవో రాజిరెడ్డి, సీఐ వెంకటరా రాజా గౌడ్, డీఎస్పీ నరేందర్ గౌడ్, సంబంధిత పోలీసు యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# నైన్ జలాల్పూర్ లో గ్రామసభ....


## - ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో....

మెదక్ /కొల్చారం ఏప్రిల్ 13(అక్షర కలం):-

ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ ప్రోగ్రాం ద్వారా గ్రామ సభలను నిర్వహించాలని రోడ్డు ప్రమాదాల నివారణకు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత మన అందరి బాధ్యత. రోడ్డు ప్రమాదాల నివారించాలి ప్రజలకు ప్రాణ రక్షణ కల్పించాలి. అనే నినాదంతో కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామపంచాయతీలో సోమవారం



కొల్చారం ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం అధ్యక్షతన గ్రామ సర్పంచ్ దేవి సింగ్, ఉపసర్పంచ్ వెంకట నరసింహులు ఆధ్వర్యంలోగ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. "అరైవ్ అలైవ్" (ఎరైవ్ అలీవ్ ) వంటి రోడ్డు భద్రత గ్రామ సభను ఉద్దేశించి గ్రామ ఉపసర్పంచ్ వెంకట నరసింహులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించాలని చైతన్యం కల్పించడం. చేయాలన్నారు. మద్యం సేవించి, అతి వేగంగా, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల జరిగే నష్టాలను వివరించడం. చేపట్టాలన్నారు.గ్రామస్థాయి కమిటీలు ద్వారా రిటైర్డ్ టీచర్లు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో గ్రామస్థాయిలో రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో నైని జలాల్పూర్ గ్రామంలో నీటి ఎద్దడి గురించి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఆశా వర్కర్ నవనీత, అంగన్వాడి టీచర్లు రమాదేవి, ధనమ్మ, వివో ఏ సమంత, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎలక్ట్రికల్ వాహనాన్ని పరిశీలించిన కలెక్టర్





గద్వాల అక్షర కలం (ఏప్రిల్ 13):-

ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన యువకుడు బీచుపల్లి స్వయంగా తయారు చేసిన ఎలక్ట్రికల్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఐడిఓసీ వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా బీచుపల్లి ఎలక్ట్రికల్ వాహనాలను తయారు చేసేందుకు పరిశ్రమల శాఖ నుంచి తనకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా తయారు చేసిన ఎలక్ట్రికల్ వాహనం నాణ్యత, భద్రతను సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉందన్నారు. నిబంధనల ప్రకారం ఎలక్ట్రికల్ వాహన తయారీ అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. విధివిధానాలను అనుసరించి వాహనాల తయారీకి సహకారంపై పరిశీలించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వరగౌడ్ కు తెలిపారు.

## ప్రశాంతంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు.



గద్వాల, అక్షర కలం (ఏప్రిల్ 13):-

జోగులాంబ గద్వాల జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.సోమవారం గద్వాల శారద పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తో స్థానిక పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ సూపర్టిండెంట్ భాస్కర్, డిపార్ట్మెంట్ అధికారి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అక్షయ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అక్షయ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం సోమవారం ఘనంగా సత్కరించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో ఇద్దరు విద్యార్థులు 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 995 మార్కులు సాధించామని, సీసీ ద్వితీయ సంవత్సరంలో 983 మార్కులు సాధించామని, ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 468 మార్కులు బైపిసి మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గానూ 36 మార్కులు సీఈసీ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 493 మార్కులు సాధించి రికార్డు కొట్టామని తెలిపారు. వీళ్లే కాకుండా 400 మార్కుల పైబడి 177 మంది విద్యార్థులు 900 మార్కులపైబడి 139 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు.మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అత్యున్నత ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. ఈ అద్భుతమైన విజయం సాధించినందుకు కళాశాల కరస్పాండెంట్ వీరప్ప ప్రిన్సిపాల్ శ్రీశైలం డైరెక్టర్లు భానుచందర్ రెడ్డి రాజు గౌడ్ సుధాకర్ జోషి అధ్యాపక బృందం విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. అధ్యాపక బృందం మేనేజ్మెంట్ తరపున ప్రత్యేక సన్మానం తో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టొద్దు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

ప్రజావాణికి 114 ఫిర్యాదులు





గద్వాల అక్షర కలం (ఏప్రిల్ 13):-

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, దరఖాస్తులు పెండింగ్ లో పెట్టొద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 114 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీఓ శ్రీనివాసరావుకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ఇట్టి ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించాలి

అప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చు

ఎర్రవల్లి గ్రామ సభలో రోడ్డు భద్రతపై అవగాహన జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు





గద్వాల అక్షర కలం (ఏప్రిల్ 13):-

జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి గ్రామంలో సోమవారం గ్రామసభ జరిగింది, ఈ గ్రామసభలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎర్రవల్లి గ్రామం జాతీయ రహదారి ఎన్‌హెచ్-44ను కలిగి ఉండడం వల్ల రోడ్డు భద్రతకు ప్రత్యేక ప్రాముఖ్యత అవసరమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులను పరిచయం చేస్తూ, వారి పాత్రను వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రోజు 70 నుంచి 80 వరకు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, అందులో 20 నుంచి 30 మంది ప్రాణాలు కోల్పోతున్నారనే ఆందోళనకర వాస్తవాన్ని వెల్లడించారు, ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడమేనని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. టూ వీలర్‌పై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇద్దరికి మాత్రమే అనుమతించిన వాహనంపై ముగ్గురు లేదా నలుగురు ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి అలవాట్లు ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయని వివరించారు. ఫోర్ వీలర్ ప్రయాణికులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, పరిమిత వేగంతోనే ప్రయాణించాలని సూచించారు. "మన గ్రామంలో ఒక్క ప్రమాదం కూడా జరగకూడదంటే ప్రతి ఒక్కరూ ఈ నియమాలను కచ్చితంగా పాటించాలి. మనమే కాకుండా మన కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలి" అనంతరం గద్వాల డిఎస్పీ వై. మొగిలయ్య అక్కడ ఉన్న వారితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఇటిక్యాల ఎస్ఐ రవి , అల్లంపూర్ సర్కిల్ ఆఫీసర్ ప్రదీప్, ఇతర విభాగాలతో సమన్వయం చేస్తూ సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామ ప్రజలంతా ఏకతాటిపై నిలబడి రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుబడి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## అక్రమంగా కల్లు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గీత పారిశ్రామిక సహకార సంఘం బోర్పట్ల అధ్యక్షుడు సత్యా గౌడ్

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరాకలం..



హత్నూర మండలం బోర్పట్ల గ్రామంలో అక్రమంగా అమతుల్లేకుండా కల్లు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గీత పారిశ్రామిక సహకార సంఘం బోర్పట్ల అధ్యక్షుడు సత్య గౌడ్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అక్రమంగా కళ్ళు అమ్ముతున్న వ్యక్తులకు కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘానికి ఇలాంటి సంబంధం లేదని అట్టి వ్యక్తులను టీ సి ఎస్ నుంచి తొలగించడం జరిగిందని తెలిపారు. ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వారు వాపోయారు. ఈ జీవనోపాధిపై 20 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని ఇలా అక్రమంగా కళ్ళు అమ్మితే పట్టించుకునే నాధుడే లేదని వారు వాపోయారు. ఎక్సైజ్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కనీసం స్పందించడం లేదని అధికారులు వెంటనే స్పందించి అక్రమ కల్లు దుకాణం పై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.కావున సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకొని కల్లు దుకాణాన్ని మూసివేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా వెంకటేశ్వర షాపింగ్ మాల్ ప్రారంభం





సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో వాణిజ్య సందడి నెలకొంది. పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర షాపింగ్ మాల్‌ను సోమవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, మెదక్ పార్లమెంట్ సభ్యులు. మాధవనేనీ రఘునందన్ రావు స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్. టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి తో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖ కథానాయిక నిధి అగర్వాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారుఆదివారం ఉదయం జరిగిన ఈ ప్రారంభోత్సవనికి హరీష్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించగా, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మొదటి విక్రయాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాల్‌లోని వివిధ విభాగాలను కలియతిరుగుతూ, అందుబాటులో ఉన్న వస్త్రశ్రేణిని పరిశీలించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, సదాశివపేట వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో ఇలాంటి అత్యాధునిక షాపింగ్ మాల్స్ రావడం సంతోషకరమన్నారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు అందుబాటులోకి రావడమే కాకుండా, ఈ మాల్ ద్వారా ఎంతోమంది స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. సినీ నటి నిధి అగర్వాల్ రాకతో సదాశివపేట వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. ఆమెను చూసేందుకు యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. మాల్‌ను సందర్శించిన అనంతరం నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. "వెంకటేశ్వర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి రావడం చాలా ఆనందంగా ఉంది. ఇక్కడి కలెక్షన్స్ అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా మహిళల కోసం సరికొత్త డిజైన్లు అందుబాటులో ఉన్నాయి" అని పేర్కొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955